విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 31 అక్టోబరు 2025   8 పేజీలు

సకాలంలో నివేదిక ఇవ్వండి

- కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు
- గోకవరం మండలంలో పర్యటన

విశాలాంధ్ర - గోకవరం/ తూర్పుగోదావరి : మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన పంటల వివరాలు పూర్తి స్థాయిలో అంచనా వేసే క్రమంలో జిల్లా అధికారులు మండల, గ్రామ స్థాయి సిబ్బందితో పరస్పర సమన్వయంతో నష్టం అంచనా నివేదిక సమగ్రంగా సిద్ధం చేసి, సకాలంలో సమర్పించాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్వయంగా పరిశీలించారు. గురువారం గోకవరం మండలంలో పలు గ్రామాల్లో కలెక్టర్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం వివరాలు ప్రత్యక్షంగా తెలుసుకుని రైతులతో మాట్లాడారు. “పంట నష్టం గుర్తింపు పనులు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. రైతులకు సకాలంలో సహాయం అందించేందుకు నష్ట అంచనాలను అన్ని ప్రభుత్వ శాఖల విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గోకవరం ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాల కారణంగా ఏర్పడిన ముంపు పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు. అచ్చాయిపేట కాచ్‌మెంట్ ఏరియాలో ఊర కాలువలు మూసుకుపోవడం వల్ల నీటి నిల్వ సమస్యలు తలెత్తు తున్నట్లు స్థానికులు వివరించగా, కలెక్టర్ వెంటనే పనులు చేపట్టి నీటి పారుదల సౌకర్యాలు మెరుగు పరచాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. పర్యటన నేపథ్యంలో తంటికొండ గ్రామంలో కలెక్టర్ నీటమునిగిన పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్ట వివరాలు తెలుసుకున్నారు. వ్యవసాయ, హార్టికల్చర్ పంటల నష్టం అంచనా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అచ్యుతాపురం ▶మిగతా 2లో..

రైతులకు నష్టపరిహారానికి కృషి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం/పెంటపాడు/గణపవరం: పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి సమర్పించి, నిబంధనల మేరకు రైతులకు సహాయం అందించేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం తాడేపల్లిగూడెం మండలంలోని కృష్ణాయపాలెం, పెంటపాడు మండలంలోని రావిపాడు, గణపవరం మండలంలోని చిలకం పాడు గ్రామాలలో నేలకొరిగిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ▶మిగతా 2లో..

పంట నష్టపరిహారం తక్షణం చెల్లించాలి

సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - అమలాపురం : మొంథా తుపాను వలన నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని సీపీఐ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. తుపాను కారణంగా నష్టపోయిన వరి పొలాల్లో గురువారం జిల్లా సీపీఐ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తుపాను వలన వరిచేలు మునిగిపోయాయని, డ్రైనేజి వ్యవస్థ సరిగా లేక ▶మిగతా 2లో..

నష్టపోయిన పంట కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర -నూజివీడు: జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి గురువారం సుడిగాలి పర్యటనలు చేశారు. నూజివీడు మండలం రామన్నగూడెంలో దెబ్బతిన్న మినుము పంటలు, సీడ్ కాటన్ సాగు, తుక్కులూరులో డ్యామేజీ అయిన రామిలేరు బ్రిడ్జిని, తుక్కులూరు కమ్యూనిటీ భవనంలో పునరావాస కేంద్రంలో ఐదుగురు బాధిత కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు పంపిణీ, మీర్జాపురంలో నేలకొరిగిన వరి పొలాలను సంబంధిత అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. సీడ్ కాటన్ సాగు రైతులు ఎకరానికి మూడు లక్షల రూపాయలు పెట్టుబడి పెడతామని, తమకు ఒక లక్ష రూపాయలు ఆదాయం లభిస్తుందని, తుపాను ప్రభావం వలన ఎకరాకు రూ. 1లక్ష 50 వేలు నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టరుకు వివరించారు. మినుము పంట ఎకరాకు రూ.20 నుండి 25 వేలు పెట్టుబడి పెట్టామని, పంట మొత్తం నష్టం పోయామని రైతులు వివరించారు. వరి పంటలు 1061 వరిరకం పెట్టామని, ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేలు పెట్టుబడి పెట్టామని బాగా పెరిగిందని, పది రోజుల్లో కోతకు వచ్చి 50 బస్తాలు దిగుబడి వస్తుందని అనుకున్నామని తుపాను వలన ఎకరాకు 10 నుండి 20 బస్తాలు దిగుబడి తగ్గిపోతుందని, ఖర్చులు రెట్టింపు అవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుక్కులూరులో డ్యామేజీ అయిన రామిలేరు బ్రిడ్జి వలన గతంలో ఇద్దరు వాగులో కొట్టుకుపోయి సురక్షితంగా బయటపడ్డారని, ఇటీవల ఒక మహిళ కొట్టుకుని పోయి మరణించిందని గ్రామ ప్రజలు వివరించారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్పందిస్తూ బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ఈలోపు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాలు నుండి తిరిగి ఇంటికి వెళ్ళే ▶మిగతా 2లో..

రైతాంగానికి ఇబ్బంది లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - పెద్దాపురం : మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ అన్నారు. గురువారం ఆయన పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణితో కలిసి మండలంలోని కాండ్రకోట ఏలేరు దబ్బ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మొంథా తుపాను కారణంగా అడ్డతీగల, ఒమ్మింగి ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో పడ్డ వర్షం కారణంగా ఏలేరు జలాశయానికి అధిక సంఖ్యలో నీరు చేరిందన్నారు. దీంతో జలాశయం నీటిమట్టం దాదాపుగా 22 టిఎంసిలకు చేరుకోవడంతో దిగువకు నీరు విడుదల చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మరోపక్క జిల్లాలో వర్షాలతో కాలువలు అన్ని నీటితో నిండుకుని ఉన్నాయన్నారు. ఏలేరు నుంచి దిగువకు నీరు విడుదల చేయడంతో కిర్లంపూడి, పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట కెనాల్ వెంబడి ఉన్న రోడ్లపైకి నీరు చేరుకుందన్నారు. ఈ నీటి ప్రవాహంతో 6 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నట్టు ఆయన తెలిపారు. మొంథా తుపాను కారణంగా ▶మిగతా 2లో..

పునరుద్ధరణ పనులపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా యంత్రాంగం ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేయడం, జాగ్రత్త చర్యలతో మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం కలగలేదు. ఆస్థి నష్టాన్ని కూడా గణనీయంగా తగ్గించగలిగాం. ఏలూరు జిల్లాలోని 28 మండలాల్లోని 664 గ్రామాలలో తుఫాన్ తన ప్రభావం చూపింది. ఆ సమయంలో వీచిన పెనుగాలులు, తీవ్ర వర్షాల కారణంగా ఏలూరు జిల్లాలోని 664 గ్రామాలలో, ఏలూరు నగరంతోపాటు 3 పట్టణాలలో రోడ్లు, ఇళ్ళు , విద్యుత్ స్థంభాలు, ఫీడర్లు, సబ్ స్టేషన్లు, కండెక్టర్లు,వ్యవసాయం, ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను అనంతరం సహాయక కార్యక్రమాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్,తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతీలాల్ దండే,జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాల మేరకు అధికారులు జిల్లా తుఫాన్ నష్టాలపై ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. అధికారుల అంచనాల ప్రకారం విద్యుత్, రోడ్లు, ఇళ్ళు దెబ్బతిన్న కారణంగా 72.26 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలియజేస్తున్నారు.18 ఇళ్ళు దెబ్బతినగా 5. 40 లక్షలు ▶మిగతా 4లో..

సీపీఎం నాయకులు బాబురావు మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర -ఏలూరు: సీపీఎం సీనియర్ నాయకులు, సీఐటీయూ పశ్చిమగోదావరి జిల్లా నాయకులు చింతకాయల బాబురావు అకాల మృతికి సీపీఐ ఏలూరు జిల్లా సమితి ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని తెలిపింది.ఈ మేరకు సీపీఐ ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ప్రకటన విడుదల చేశారు. సీపీఎం సీనియర్ నాయకులు చింతకాయల బాబురావు ఉమ్మడి పశ్చిమ గోదావరి సీఐటీయూ జిల్లా కార్యదర్శిగా, జిల్లాల పునర్విభజన అనంతరం ఏలూరు జిల్లా సీపీఎం కార్యదర్శిగా పనిచేశారని గుర్తు చేశారు. చింతకాయల బాబురావు నిరంతరం కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై పని చేసే వారని కొనియాడారు.ఉమ్మడి జిల్లాలో జరిగిన అనేక కార్మిక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. బాబురావు మృతికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ ఏలూరు జిల్లా సమితి తెలుపుతుందన్నారు.

పంట నష్టం అంచనా

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు మండలంలో గత మూడు రోజులుగా పడుతున్న

వర్షాల కారణంగా వరి పంటకు నష్టం వాటిల్లింది. పాతూరు గ్రామంలో నష్టపోయిన పంటలను తహసీల్దార్, ఏఎంసీ చైర్మన్ శేషగిరి,నీటి సంఘం నేత కుక్కల ప్రసాద్ సందర్శించారు. గ్రామ రైతులతో మాట్లాడుతూ వారికి సూచనలు ఇచ్చారు. పంట నష్ట నమోదు కార్యక్రమం ఆన్లైన్ ద్వారా చేయవలసి ఉంటుందని, ప్రక్రియను మొదలు పెడుతున్నామని వీఆర్వో, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కలిసి వెరిఫై చేస్తున్నారని తెలిపారు.

నిలిచిన రాకపోకలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న

వర్షాల కారణంగా బుధవారం తెల్లవారు జామున భారీగా వర్షం కురవడంతో ఏజెన్సీ కొండ ప్రాంతాల నుండి నీరు అధికంగా రావడంతో మండలంలో కన్నాపురం గ్రామ శివారు తూర్పు, పడమటి కాలువలు పొంగిపొర్లడంతో వాహనాలు నిలిచిపోయాయి. ప్రజలు, రాకపోకలు కొనసాగించలేకపోయారు. జెసిబి సహాయంతో తూర్పు కాలువ వద్ద అడ్డుగా ఉన్న తూడును తొలగించారు. ఏజెన్సీ గ్రామాల నుంచి పట్టణాలకు రావాలంటే వర్షాలు వచ్చినప్పుడు కాలువలు ఎక్కువగా ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, రాకపోకలు కొనసాగించలేకపోతున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన గ్రామాల నుండి పట్టణాలకు రావడానికి కాలువలపై వంతెనలు నిర్మించాలని గిరిజన గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

2న ఆధ్యాత్మిక శాస్త్ర అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణం శేషాద్రినగర్‌లో శ్రీ గౌరీ సుభద్ర పిరమిడ్ అనుబంధ మైత్రేయ మందిరంలో జంగారెడ్డిగూడెం పిరమిడ్ స్పిరిట్యువల్ ట్రస్ట్ నిర్వహణ ఆధ్వర్యంలో నవంబర్ 2, ఆదివారం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు జరిపే ఆధ్యాత్మిక శాస్త్ర అవగాహనా సదస్సులో భీమవరంనకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీనివాస్ ప్రధానవక్తగా పాల్గొని అవగాహన అందిస్తారని పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్షులు కాకి రామకృష్ణ, కార్యదర్శి తటవర్తి కృష్ణ తెలిపారు.

పవిత్ర కార్తిక మాసంలో స్నానం, దానం, దీపప్రజ్వలనతో పాటు ధ్యానం ద్వారా ఆత్మజ్యోతిని వెలిగించే అంశంలో అవగాహన అందిస్తూ సరైన ఆలోచనా విధానం ద్వారా ఆనందం తద్వారా ఆరోగ్యం సాధ్యమనే అంశాన్ని శాస్త్రీయంగా వివరిస్తూ,మానవ జీవితలక్ష్యం చేరుకోవడంలో ధ్యానం విశిష్టతను శ్రీనివాస్ అందిస్తారని పిరమిడ్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

చర్యలు (1వ పేజీ తరువాయి)

దాదాపుగా పంట పూర్తయిన 16 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏలేరు జలాశయం నుంచి నేడు 7 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశామన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఇళ్లలోకి చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు, కిర్లంపూడి..దివిలి మీదుగా పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలోని దబ్బా కాలువ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని..రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఆర్డీవో కె. శ్రీరమణి, జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె. గోపీనాథ్, డీఈలు ఎ.రవికుమార్, ఎ.జనార్ధన్, కె. శ్రీకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పరిశీలన (1వ పేజీ తరువాయి)

కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు, కుటుంబానికి రూ.3 వేలు నగదు పంపిణీ చేశామని తెలిపారు.

జిల్లా కలెక్టరు వెంట సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్‌బాషా, నూజివీడు మండల ప్రత్యేక అధికారి, ఉద్యాన వన శాఖ సహాయ సంచాలకులు కె.సంతోష్, డియల్డివో వెంకటరత్నం, ఏడిఏ వై.సుబ్బా రావు, తహశీల్దారు జి.బద్రు, యంపిడివో సి.రాఘవేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

చెల్లించాలి (1వ పేజీ తరువాయి)

కొన్ని చోట్ల డ్రైనేజీ దురాక్రమణకు గురైందన్నారు. చిన్న బోదులుగా పూడ్చివేయడంతో నీళ్లు క్రిందికి దిగక చేలలోనే నిలవ ఉండిపోవడంతో వరి కుళ్ళిపోతుందన్నారు.

తక్షణమే డ్రైనేజిలను లోతుగా త్వవ్వి, వెడల్పు చేసి మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పంట రుణాలను రద్దుచేయాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ బృందంలో జిల్లా రైతుసంఘం అధ్యక్షులు చెల్లుబోయిన తాతారావు, సీపీఐ నాయకులు మేడిచర్ల సత్యనారాయణ, బత్తుల రవిప్రసాద్, కౌలు రైతు దిద్ల రామారావు తదితరులున్నారు.

పరిహారానికి కృషి (1వ పేజీ తరువాయి)

బొలిశెట్టి శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంలో రైతులు తమ ఆవేదన తెలియజేసుకున్నారు.

కలెక్టర్ స్పందిస్తూ రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం దీనిపై ఆలోచన చేసి సముచిత పరిష్కారం చేస్తుందన్నారు. ప్రభుత్వం పంట నష్టం వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించిందన్నారు.

ప్రతి వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అందరూ కూడా ఇదే పనిలో నిమగ్నమై ఎన్యూవరేషన్ చేస్తున్నారని తెలిపారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వాస్తవంగా తడిసిన ప్రతి గింజను కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడినట్టు తెలిపారు. కొనుగోలుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేయమని వారు చెప్పారన్నారు.

రైతులెవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర్రావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నివేదిక ఇవ్వండి (1వ పేజీ తరువాయి)

పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. రైతులకు సకాలంలో సహాయం అందించేందుకు నష్ట అంచనాలను అన్ని ప్రభుత్వ శాఖల విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గోకవరం ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాల కారణంగా ఏర్పడిన ముంపు పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు.

అచ్చాయిపేట కాస్‌మెంట్ ఏరియాలో ఊర కాలువలు మూసుకుపోవడం వల్ల నీటి నిల్వ సమస్యలు తలెత్తుతున్నట్లు స్థానికులు వివరించగా, కలెక్టర్ వెంటనే పనులు చేపట్టి నీటి పారుదల సౌకర్యాలు మెరుగు పరచాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. పర్యటన నేపథ్యంలో తంటికొండ గ్రామంలో కలెక్టర్ నీటమునిగిన పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్ట వివరాలు తెలుసుకున్నారు. వ్యవసాయ, హార్టికల్చర్ పంటల నష్టం అంచనా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

అచ్యుతాపురం గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, వర్షాల సమయంలో గ్రామంలో నీరు నిల్వ కాకుండా ఉండేలా సక్రమ డ్రెయినేజ్ వ్యవస్థ కల్పించాలని సూచించారు. రానావొత్తు వంతెన, టానా సెంటర్ ప్రాంతాలను కూడా కలెక్టర్ పరిశీలించారు.

రాజమండ్రి- భద్రాచలం ప్రధాన రహదారి గోకవరం మీదుగా వెళ్లడం దృష్ట్యా, వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, సంబంధిత శాఖాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

ఈ పర్యటనలో ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, డ్వామా పిడి ఎం.నాగ మహేశ్వర రావు, తహసీల్దార్ పి. రామకృష్ణ, ఎంపీడీవో గోవింద్, మండల వ్యవసాయ అధికారి రాజేశ్వరి, ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శిరీష, రమకుమారి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు. పోలీసు

సంస్మరణ వారోత్స వాలలో భాగంగా కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కొంతమంది విద్యార్థులకు గురువారం పోలీస్ స్టేషన్లో పలు విభాగాల పనితీరును ఎస్సై వివరించారు. వైర్లెస్ సెట్, కంప్యూటర్ గది, ఖైదీల గదులు చూపించి, సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల అవగాహన కల్పించారు. మహిళల పట్ల అంకిత భావంతో ఉండాలని, చెడు అలవాట్లకు అలవాటు కాకుండా ఉండాలని, చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించి తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలని, తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్సై విద్యార్థులకు సూచించారు.

ఐవీఎఫ్ రాష్ట్ర గౌరవ సలహాదారునిగా అంబికా రాజా

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, అంబికా గ్రూప్ సంస్థల డైరెక్టర్ అంబికా రాజా ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారునిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాస రావు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా

స్థానిక అంబికా భవన్‌లో గురువారం ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు అంబికా రాజాని అభినందించి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ అంబికా రాజా ఆర్యవైశ్యుల అభివృద్ధికి చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, పలువురు జనసేన నాయకులు, ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

పోలీసు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-భీమడోలు: పోలీసుల విధుల పట్ల విద్యార్థి స్థాయి నుండి అవగాహన కలిగి ఉంటే సమాజానికి ఎంతో ఉపయోగ పడుతుందని భీమడోలు సిఐ వెల్సన్ అన్నారు. పోలీసు ఓపెన్

హౌస్ కార్యక్రమాన్ని భీమడోలు పోలీస్ స్టేషన్లో ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు స్టేషన్లో జరిగే ప్రతి కార్యక్రమాన్ని వివరించారు. పోలీసులు నిర్వహించే విధుల పట్ల వారికి అవగాహన కల్పించారు.

31న క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్, విద్యా వికాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ, నవంబర్ 1వ తేదీన క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షులు దాసరి శేషు కుమార్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంగారెడ్డిగూడెంలోని విద్యా వికాస్ కాలేజీ ఆవరణలో రెండు రోజులపాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ సంబంధించిన వైద్యులు, సిబ్బంది ఈ శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అట్లూరు సురేష్, మాజీ జోన్ చైర్ పర్సన్‌లు మద్దిపాటి నాగేశ్వరరావు, పంతగాని వెంకన్న, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి పండు, తదితరులు పాల్గొన్నారు.

తుపాను నష్టాన్ని అంచనా వేయండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మొంథా తుపాను వలన కలిగిననష్టం అంచనా వివరాలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే సేకరించాలని తహసీల్దార్ ఎం.నాగ రాజు ఆదేశించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతోనూ

వీఆర్వోలతోనూ సమీక్ష సమావేశం నిర్వహించారు. కన్నాయిగూడెం, పరింపూడి, రామానుజపరం గ్రామాలలోనీ మూడు చోట్ల మూడు ఇళ్ళు ధ్వంసం అయ్యాయని వీరికి ప్రభుత్వం తరపున తాత్కాలిక సహాయం అందజేశామన్నారు. వారికి పక్కా గృహాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేసామన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కెవిఎన్ పోసారావుతో కలిసి దెబ్బతిన్న వరి చేలను పరిశీలించారు. 750 ఎకరాల వరి పంటకు నష్టం కలిగినట్లు అధికారులు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో ఎస్‌కేఎస్‌డి విద్యార్థినికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-తణుకు: బాలికల అండర్ 19 అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థికి ద్వితీయ స్థానం లభించిందని ఎస్ కే ఎస్‌డి మహిళా జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ భూపతి రాజు హిమబిందు ఒక ప్రకటనలో తెలిపారు. పెదవేగి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్

కళాశాలలో ఈనెల 22,23 తేదీల్లో జరిగిన పోటీల్లో కొండేటి నందిని రిలే లో ద్వితీయ స్థానం సాధించిందని తెలియజేశారు. కళాశాలలో ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రెటరీ చిట్టూరి సత్యవతి నందినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పంటనష్టం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పోలవరం :పోలవరం మండలంలో గత మూడు రోజులుగా మొంథా తుపాను వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎన్యుమ రేషన్ చేసేందుకు అగ్రికల్చర్, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులతో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించినట్టు అగ్రికల్చర్ ఏవో



కె.రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట నష్ట పరిహారం లెక్కించుటకు వాస్తవ సాగుదారులను గుర్తించి ఈ పంట ఖరీఫ్ 2025 తీసుకోవాలన్నారు. పంట నష్టం కలిగిన రైతులు ఎవరైనా ఈ పంట నమోదు కాని యెడల ఒకేసారి పంట నమోదు లేదా పంట నష్ట పరిహారం లెక్కించాలని సూచించారు. ఎన్యుమరేషన్ జాబితా ఈనెల 31వతేదీలోగా పూర్తి చేయాలని సోషల్ ఆడిట్ ద్వారా జరిగింది రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి ఒకటవ తేదీ నాటికి జాబితాను మండల స్థాయి కమిటీకి పంపించాలని, అదే రోజు జిల్లాస్థాయి కమిటీ కూడా పంపించనున్నట్టు తెలిపారు. తహసిల్దార్ సాయి రాజు, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా పర్రిపాటి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ :ఇంటర్‌నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గా భీమవరానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పర్రిపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోనా శ్రీనివాసరావు, గోంట్ల రామ్మోహనరావు ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ ఐక్యత, గుర్తింపు, హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడి పని చేస్తానని, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల మార్గదర్శకత్వంలో సమాజానికి ఉపయోగపడే నిర్ణయాలు, కార్యక్రమాలతో పని చేస్తానన్నారు. ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గానూ, వాసవి జాగృతి విజెఎఫ్ అధ్యక్షులుగానూ, భీమవరం రూరల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, హ్యూమన్స్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ గా బాధ్యతలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

యువతకు ప్యాకేజీ అందించాలి

- ఏళ్ల క్రితం పెట్టిన కటాఫ్ తేదీ తొలగించాలి
- ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం

విశాలాంధ్ర - వేలేరుపాడు : పోలవరం ప్రాజెక్టు వలన నష్టపోతున్న అర్హత కలిగిన యువతకు నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కన్నయ్య గుట్ట గ్రామంలో ఏపీజిఎస్ నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వలన నష్టపోతున్న నిర్వాసితులకు సరైన విధానంలో ప్యాకేజీ అందించటం లేదని వాపోయారు. అనేక సమస్యలు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్నా ప్రభుత్వాలు మారినా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వాలకు తెలిసినప్పటికీ అవి పరిష్కరించే దిశగా ఆలోచన చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వటానికి 2017లో పెట్టిన కటాఫ్ తేదీనే కొనసాగించడం ఎంతవరకు సమంజసమని సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పించే భరోసా ఇదేనా అని ప్రశ్నించారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఏదో ఒక సమస్యతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగక తప్పటం లేదన్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో మిర్యాల రవి కుమార్, గొంది సంజయ్, నాళ్ళసిరి రాకేష్, మిరియాల మంగరాజు, కుంజ అనిల్, చిచ్చడి నాగేంద్రబాబు, కారం అరవింద్, బొడ్డు అరవింద్, ఊకె రాజేష్, ఊకె శరణ్య, కారం సంధ్య, మిరియాల బేబీరత్నం తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో నష్టాన్ని తగ్గించగలిగాం : ఎంపీ మహేష్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : తుపాను సహాయ చర్యల్లో జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది వరకూ అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీ నష్టం తగ్గిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ప్రజా ప్రతినిధుల పిలుపును అందుకుని సహాయక చర్యల్లో టీడీపీ నేతలు సైతం పాల్గొనడం హర్షణీయమన్నారు. ఈ మేరకు తుఫాన్ సహాయ చర్యల్లో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి, పార్టీ నేతలకు ఎంపీ అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ దగ్గర నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల వరకూ అందరూ 24 గంటలూ పనిచేసి, ప్రజలకు సమాచారం అందించడంలో, సహాయ చర్యలు చేపట్టడంలో కీలక పాత్ర పోషించారన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ దగ్గరుండి పర్యవేక్షించారని, అధికారులు,

ప్రజాప్రతినిధులంతా కూడా క్షేత్ర స్థాయిలో సమష్టిగా పనిచేయడం వల్ల జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలందించి, నష్టాలు కలగకుండా చూడగలిగామన్నారు. తుపాను ప్రభావంతో జరిగిన నష్టాలను పక్కాగా గుర్తించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని ఎంపీ మహేష్ సూచించారు.

నిత్యాన్న పథకానికి విరాళం

విశాలాంధ్ర-ద్వారకా తిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్య అన్నదాన పథకానికి రూ. 1.లక్ష విరాళం సమకూరింది. తాడేపల్లిగూడెం మండలం, వీరంపాలెంకు చెందిన బల్లారెడ్డి జయ రామ్ రెడ్డి ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో గురువారం జమ చేశారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ కిషోర్ దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామి వారి ప్రసాదాలను, నిత్య అన్నదాన పత్రాన్ని అందజేశారు.

నిండుగా కాలువలు

విశాలాంధ్ర -వీరవాసరం: తుపాను కారణంగా కురిసిన వర్షాలకు మండలం లోని లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. పంట,మురుగు కాలువలు నిండుగా ప్రవహిస్తున్నాయి. పంట చేలల్లో వర్షపునీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తుపాను కారణంగా మండలంలోని ఆయా గ్రామాల్లో సుమారు 520 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట నీట మునిగినట్లు అధికారులు గుర్తించారు. పరిస్థితి ఇలానే ఉంటే మరింత నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - కొయ్యలగూడెం :మొంథా తుపాను కారణంగా మండలంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు పేర్కొన్నారు. గత ఐదు రోజుల నుంచి ఆంధ్ర రాష్ట్రాన్ని గడగడలాడించిన మొంథా తుఫాన్ కారణంగా రైతులు పండించిన పంటలు దెబ్బ తినడంతో ప్రాథమిక నష్టం అంచనాలను త్వరగా పూర్తిచేసి

రైతులను ఆదుకోవాలని అన్నారు. ఆస్తి నష్టం జరిగిన వారికి నష్టపరిహారం చెల్లించాలని, తుఫాన్ కారణంగా పనులు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ప్రభుత్వం తరఫున రేషన్ సరుకులు అందజేసి, వారికి 5000 రూపాయలు నగదును అందచేయాలని ఒక ప్రకటనలో ఆంజనేయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ కాలనీలో సూపర్ క్లోరినేషన్

విశాలాంధ్ర -భీమవరం: తుపాను ప్రభావంతో పారిశుధ్య పరిస్థితులు నెలకొన్న ఇందిరమ్మ కాలనీలో ఆంధ్రప్రదేశ్ కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు తన సొంత ఖర్చులతో క్లోరినేషన్ చేయించి పారిశుధ్య పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా

డుతూ ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో, చెత్త నిల్వల కారణంగా అస్వచ్ఛత సమస్యలు తలెత్తిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు ఇచ్చిన సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ పిలుపుకు స్పందించి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం ఆయన స్థానికంగా ఉన్న బాలయోగి మున్సిపల్ స్కూల్‌ను సందర్శించి చెత్తాచెదారం వ్యర్థాలను తొలగించి పాములు, దోమలు, దుర్వాసన వంటి సమస్యలు విద్యార్థులకు చేరకుండా ఫాగింగ్, క్లోరినేషన్, శానిటేషన్ చేయించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి జాయింట్ సెక్రటరీ యలమంచిలి శ్రీనివాసరావు, వార్డు సెక్రటరీ నాగేశ్వరరావు, చింతాడ శ్రీనివాసరావు, వార్డు నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలి

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన వరి పంట పండించే రైతాంగానికి ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జెట్టి గురునాథ

రావు డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో, జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట, పంగిడిగూడెం గ్రామాలలో గత మూడు రోజుల నుండి కురిసిన భారీ వర్షాల కారణంగా, నీట మునిగిన వరి పంట పొలాలను గురువారం సందర్శించి నష్టపోయిన రైతాంగాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరానికి 50 బస్తాలు పండే పంట పొలాలు చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాల కారణంగా పూర్తిగా నేలమట్టం అయ్యి కనీసం 15 బస్తాలు వచ్చే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది జంగారెడ్డిగూడెం మండలంలో 475 ఎకరాలు మాత్రమే నీట మునిగాయని ప్రకటిస్తున్నట్లుగా తెలియ వచ్చిందని, వాస్తవానికి కొన్ని వేల ఎకరాలు నీట మునిగి వరి పంటలు పూర్తిగా పాడైపోయి రైతాంగం నష్టపోయారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్పూరం గౌరయ్య గుప్తా, సీనియర్ నాయకులు బత్తిన చిన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకులు చింతకాయల బాబురావు మృతి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పట్టణ ప్రముఖులు, సీపీఎం జిల్లా కార్యదర్శి చింతకాయల బాబురావు (65) రాజమండ్రి ఆసుపత్రిలో మరణించారు. గుండె సంబంధ వ్యాధితో చికిత్స కోసం రాజమండ్రి వెళ్లారు. గురువారం గుండెకు స్టంట్ వేయాలని వైద్యులు సూచించడంతో ఆ ప్రక్రియలో క్షణాల్లో గుండెపోటు తీవ్రతరం కావడంతో ఆసుపత్రిలో కన్నుమూశారు. ప్రజాశక్తి విలేఖరిగా, సిఐటియు జిల్లా కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షునిగా, సిపిఎం జిల్లా కార్యదర్శిగా, కార్మిక సంఘాల నాయకుడిగా క్రమశిక్షణ కలిగిన వ్యక్తిత్వంతో పది మందికి ఆదర్శంగా నిలిచిన చింతకాయల బాబురావు మృతికి పలువురు సంతాపం తెలిపారు.

చింతకాయల బాబురావు మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

సీపీఐ సీనియర్ నాయకులు డేగా ప్రభాకర్, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్

విశాలాంధ్ర -ఏలూరు: సీపీఎం నేత చింతకాయల బాబురావు మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని సీపీఐ సీనియర్ నాయకులు డేగా ప్రభాకర్, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సిపిఎం ఏలూరు జిల్లా పూర్వపు కార్యదర్శిగా, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలలో పాల్గొని ప్రజల పక్షాన నిలబడి న్యాయం జరిగేంత వరకు విశ్రమించని గొప్ప వామపక్షవాది చింతకాయల బాబురావు అని తెలిపారు. చింతకాయల బాబురావు అనారోగ్య సమస్యలతో రాజమండ్రి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించడం సీపీఎంతో పాటు వామపక్ష ఉద్యమానికి, ప్రజలకు తీరని లోటని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రజాశక్తి విలేఖరిగా, సిఐటియు జిల్లా కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షునిగా, సిపిఎం జిల్లా కార్యదర్శిగా, కార్మిక సంఘాల నాయకుడిగా క్రమశిక్షణ కలిగిన వ్యక్తిత్వంతో ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. కార్మికుల ఉన్నతికి, వారి హక్కుల కోసం పోరాడారని తెలిపారు. బాబురావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కోనాల భీమారావు నివాళి : చింతకాయల బాబురావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. బాబురావు భౌతిక కాయానికి భీమారావు పూలమాల వేసి నివాళులర్పించారు. బాబూరావు మరణం కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సీపీఐ తాడేపల్లి గూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు నివాళులర్పించారు.

ఏఐటీయూసీ సంతాపం : చింతకాయల బాబురావు మృతికి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా సమితి సంతాపాన్ని తెలిపింది. ఈ మేరకు ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమా చార్యులు,జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా నాయకులు పి. కిషోర్,జిల్లా కోశాధికారి పి.కన్నబాబు ఒక ప్రకటనలో సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సీపీఐ కామవరపుకోట మండల సమితి సంతాపం : చింతకాయల బాబురావు మృతికి సీపీఐ కామవరపుకోట మండల కన్వీనర్ టీవీఎస్ రాజు గురువారం ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. మండల కమిటీ సభ్యులు జి.సత్యనారాయణరావు, చలమాల శ్రీనివాసరావు, ఏనుగుల దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఎడ్లపల్లి రపాఏలు, మహిళా సమాఖ్య నాయకులు టి. రాములమ్మ, పి.భాగ్యం, పెండ్లి నాగమణి, ప్రజానాట్యమండలి గాయకుడు కంకిపాటి ఏసుపాదం తదితరులు బాబురావు మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

తుపాను బాధితులను ఆదుకుంటాం

విశాలాంధ్ర-భీమడోలు: మొంథా తుపాను ప్రభావంతో వరదలకు గురైన బాధిత ప్రజలకు కూటమి ప్రభుత్వం నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో గురువారం భీమడోలు మండలం అంబర్ పేట పంచాయతీ వడ్లపట్ల గ్రామంలో పలువురు వరద బాధితులకు ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మెన్ గన్ని వీరాంజనేయులు,జనసేన నాయకులు వట్టి పవన్,నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుపాను కారణంగా ఇబ్బందులకు గురైన ప్రతి బాధిత కుటుంబానికి సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కూటమి పార్టీల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : తుపాను బాధితులకు కూటమి ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. గురువారం జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంచార జాతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో నూనె, రేషన్ సరుకులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం వి రమణ, జనసేన జిల్లా కార్యదర్శి జనసేన, టిడిపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సంకపల్లి సాయి, సర్పంచి చిరి జగదాంబ, తహసీల్దారు ఉదయ్, కూటమి నాయకులు సిరి శ్రీను, బండారు అనీలు, పానుగంటి శ్రీను, రాయి సుబ్బారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

నీరు కదలదు..అవస్థ వీడదు

విశాలాంధ్ర-వీరవాసరం: వీరవాసరంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో 2020లో చేపట్టిన డ్రెయిను నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. అప్పటి నుంచి వర్షాలు కురిసిన ప్రతిసారీ పల్లపు ప్రాంతాల్లో రోజుల తరబడి నీరు నిలిచిపోతోంది. వీరవాసరం పెదపేట రైల్వే గేటు సమీపంలో ఎప్పుడు వర్షం వచ్చినా చిన్నపాటి వర్షానికే వర్షపునీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు నిలిచిపోయినప్పుడల్లా మోటార్ల సాయంతో నీటిని మళ్లించే ఏర్పాట్లు చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపటం లేదని స్థానికులు వెల్లడించారు.

కుంగుతున్న రహదారి

విశాలాంధ్ర-వీరవాసరం: వీరవాసరం పశ్చిమ కాలువ వర్షాలకు నిండుగా ప్రవహించడంతో గట్టు కోతకు గురై పక్కనే ఉన్న బాలేపల్లి ఆర్.అండ్.బి రహదారి కాలువలోకి కుంగిపోతున్నది. ఇప్పటికే పలుచోట్ల రహదారి కాలువలోకి కుంగిపోయిందని అధికారులు స్పందించి కాలువ వెంబడి రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రత్యేక దృష్టి

(1వ పేజీ తరువాయి)

అంచనాల ప్రకారం విద్యుత్, రోడ్లు, ఇళ్ళు దెబ్బతిన్న కారణంగా 72.26 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలియజేస్తున్నారు.

18 ఇళ్ళు దెబ్బతినగా 5. 40 లక్షలు నష్టం వాటిల్లింది. జిల్లాలో 33 కెవి విద్యుత్ స్థంభాలు , 11 కెవి విద్యుత్ స్థంబాలు 90, విద్యుత్ స్థంభాలు 123 నేలకూలాయి. వాటిని గంట నుండి 2 గంటలలోగా కొత్త స్తంభాలను ఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యాన్ని అధికారులు పునరుద్దరిం చారు. రోడ్లపై పడిన చెట్లను రహదా రులు భవనాల శాఖ చెట్లు కట్ చేసే యంత్రాలతో తొలగించి రవాణా సౌకర్యాలకు ఆటంకం లేకుండా చేశారు. జిల్లాలో కాల్వలు, మైనర్ ఇరిగేషన్ చెరువులు, వాగులకు పడిన గండ్లు పూడ్చడం, గట్లు పటిష్టం చేసే పనులను చేపట్టారు.

జిల్లాలో 93 తుపాను పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి 3422 మందిని తరలించి, వారికి భోజన, వసతి సదుపాయాలు కల్పించారు. జిల్లాలో 148 వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలందించారు. బాధితులకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, కేజీ వంట నూనె, రెండు రకాల కూరగాయలు కేజీ చొప్పున 30 టన్నుల బియ్యం, 10 టన్నుల నిత్యావసర సరుకులు, 3 టన్నుల కూరగాయలు అధికారులు అందజేశారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నుండి సచివాలయ సిబ్బంది, అధికార యంత్రాంగం సకాలంలో స్పందించడంతో జిల్లాలోని ప్రజలపై తుపాను పెను ప్రభావం చూపకుండా ఎదుర్కోగలిగాం.

ఏఐటీయుసీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - కుక్కునూరు: ఏఐటీయుసీ 106వ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించాలని ఏఐటీయుసీ కుక్కునూరు మండల కన్వీనర్ కొన్నె లక్ష్మయ్య పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ జరగనున్నట్టు తెలిపారు. మండలంలో సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవులూరి వెంగళరావు, దుక్కిపాటి మహేష్, రాజేష్, కుండా సాంబయ్య, వరసా అర్జమ్మ, కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర -ఉంగుటూరు : మొంథా తుపాను బాధిత కుటుంబాలకు ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పూర్ణచంద్ర ప్రసాద్, ఎంపీడీవో రాజ్ మనోజ్, గ్రామ సర్పంచ్ సునీత రాజారావు, ఏఎంసి చైర్మన్ జ్యోతి అయ్యప్ప, చేబ్రోలు సొసైటీ అధ్యక్షులు కడియాల రవిశంకర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేములపల్లి సుధీర్, జనసేన మండల అధ్యక్షులు పంది రాంబాబు, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కూటమి పార్టీల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-టి నరసాపురం: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంటిపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. కె జగ్గవరం గ్రామంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహన రావు లు తనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ లిఖిత పూర్వక ఆదేశాలను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. తను గతంలో కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్,ఏపీ టెలికం అడ్వైజర్ బోర్డ్ వైస్ చైర్మన్, రైల్వే బోర్డు మెంబర్ గా పదవులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అంకితభావంతో వైశ్య ఫెడరేషన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి రావడానికి కృషి కృషి చేసిన వైశ్య సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవం-2025లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు "అప్రమత్తత మన భాగస్వామ్య బాధ్యత" అనే అంశముపై వ్యాసరచన పోటీ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి జాతీయ ఐక్యత దినోత్సవం రోజున బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు పి.భాస్కరరావు,ఆంగ్ల అధ్యాపకులు సిహెచ్ రాజబాబు, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు పివి రమేష్ బాబు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నాణ్యతను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపం ఉంటే ఉపేక్షించేది లేదని కమిషనర్ రాహుల్ మీనా హెచ్చరించారు. దానవాయిపేట, పప్పుల వీధి, పందిరి వారి వీధి, సాయి కృష్ణ థియేటర్ రోడ్డు, కంచుమర్తి వారి వీధులలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నిర్మించిన రోడ్ల నాణ్యతను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన మౌలిక వసతులు అందించడంలో ఎలాంటి రాజీపడ వ ద్దని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదే శించారు. ఆయన వెంట ఎస్ఈ రీటా, ఈఈ మాధవి, ఏఈలు, సిబ్బంది ఉన్నారు.

పోసి కుమార్, సత్య దంపతుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర- కడియం : స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పి ఎందరో నిరాశ్రయులకు, దివ్యాంగులకు, వృద్ధులకు నీడనిస్తున్న ముత్యాల పోసి కుమార్ సత్య దంపతుల సేవలు అభినందనీయమని జియో ఎడ్యుకేషనల్ కరస్పాండెంట్ సెక్రటరీ బెన్నీ బాబు అన్నారు. గురువారం ధవలేశ్వరంలో ట్రస్ట్ అధ్యక్షుడు పోసి కుమార్ సత్య దంపతుల ఆధ్వర్యంలో స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆరవ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెన్నీ బాబు హాజరై, కేక్ కట్ చేసి, వృద్ధులకు దివ్యాంగులకు నిరాశ్రయులకు పళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పోసి కుమార్ మాట్లాడుతూ 2019 వ సంవత్సరంలో స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశామని, కరోనా కష్టకాలంలో ఎంతోమంది పేదలకు సహాయం అందించామని, నేటికీ నిత్య అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా జరుగుతుందని, సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కెవిఆర్ సాగర్, జియో ఎడ్యుకేషనల్ సిబ్బంది, నిరాశ్రయులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఆర్థిక సాయం అందించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మొంథా తుఫాను వల్ల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న చేనేత కార్మికులు ప్రభావంతో పడిన వర్షాలకు మగ్గం గోతులలో నీళ్లు చేరి పనులు చేయలేని పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారు. ఎన్నికలు ముందు చేనేతను ఆదుకుంటావని మంత్రి లోకేష్ చంద్ర బాబు నాయుడు హామీ ఇచ్చి ఆగస్టు 7న 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తున్నట్లు ప్రతి కార్మికుడికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ నేటికీ అవి అమలు కాలేదు. తుఫాను వల్ల ఉప్పాడ కోన సీమ ప్రాంతంలో ఉన్న చేనేతనాకు ఇళ్లలో నీరు చేరి పనులు లేని పరిస్థితు లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ప్రకటించిన ఆర్థిక సాయం రూ.25 వేల అం దించి వారి కుటుంబాలను కాపాడాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నల్ల రామారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

ఎన్యూమరేషన్ పనులు పూర్తి చేయాలి

-సబ్ కలెక్టర్ ఆర్ కృష్ణ నాయక్

విశాలాంధ్ర - సీతానగరం: వ్యవసాయ శాఖ అధికారులు తుఫాన్ ప్రభావం వల్ల నష్ట పోయిన రైతుల ఎన్యూమరేషన్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ ఆర్ కృష్ణ నాయక్ ఆదేశించారు. గురువారం మండలంలోని వంగలపూడి గ్రామపంచాయతీ పరిధిలో గల నేలకొరిగిన, నీట మునిగిన వరి పంట పొలాలను తాహసిల్దార్ ఏ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏ ఓ గౌరీదేవి, ఎంపీడీవో ఎం భారతి తో కలిసి రైతుల సమక్షంలో పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ రాజమహేంద్రవరం డివిజన్ పరిధి లో 9 వేల హెక్టార్లు పంట నష్టపోయినట్టు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని అన్నారు. ఎన్యూమరేషన్ పనులను అధికారులు 48 గంటలో పూర్తి చేయాలని ఆదేశించారు. వరితో పాటు మినప పంట కూడా నష్టం జరిగింది అని అన్నారు. రైతుల ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. నష్టపోయిన ప్రతి రైతు వివరాలను అధికారులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంచా అన్నపూర్ణ భాస్కరరావు, ఏ ఓ సుబ్రమణ్యం, వి ఆర్ ఓ, వి ఏ ఏలు, రైతులు పాల్గొన్నారు.

ముంపు నివారణకు శాశ్వత చర్యలు

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి గ్రామాన్ని ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీదేవి భూదేవిసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కనగల నూతనంగా నిర్మించిన డ్రైనును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుమాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో దేవరపల్లి గ్రామాన్ని శాశ్వతంగా ముంపు నివారణకు సుందరీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. గత పది సంవత్సరాల నుండి వాగులు , కాలువ నీరు వర్షపు నీరు దేవరపల్లి గ్రామాన్ని ముంచెత్తుతోందని దీని వలన లోతట్టు గ్రామ ప్రజలు ఎంతో అసౌ కర్యానికి గురవుతున్నారని, యాదవోలు వాగు నుంచి వచ్చే నీరు కొత్తగా నిర్మించిన డ్రైను ద్వారా చెరువు గుండా బయటకు వెళ్లే ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రాథమికంగా ఒక కోటి రూ.90 లక్షల డ్రైను పూడికతీత పనులు చేపట్టామని, దేవరపల్లి గ్రామం సుందరీకరణకు మొదటి అడుగు వేసామని ఆయన వెల్లడించారు. దేవాలయాలకు నిత్యం వచ్చే భక్తులకు మౌలిక సదు పాయాలు కల్పనకు ఇదే విధంగా చెరువుగట్టు సుందరీకరణకు ప్రస్తుత 80 లక్షల రూపాయలతో ప్రాథమికంగా అంచనా వేశామని ఆయన తెలిపారు. గోపాలపురం నియోజక వర్గంలో అతి ప్రధానమైన దేవరపల్లి గ్రామాన్ని అభివృద్ధి పరచటానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మద్దిపాటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల తుఫాను వలన దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిం చారు. ఎమ్మెల్యే వెంట దేవరపల్లి సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు ఏఎంసి డైరెక్టర్ కుక్కల నాగేంద్ర తెలుగుదేశం సీనియర్ నాయకులు సుంకర దుర్గారావు కాట్రు భీమరాజు కరుటూరి శ్రీనివాస్ ముళ్ళపూడి దొరాజి చౌదరి కొయ్యల మూడి తాతారావు నందిగం శ్రీధర్ పిన్నమణి నవీన్ కుక్కల వీరభద్రరావు కడియం సత్తిబాబు కరుటూరి బాలాజీ కరుటూరి శ్రీనివాసరావు కోయిలమూడి తాతారావుకూటమి నాయకులు పాల్గొన్నారు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దేవరపల్లి గ్రామానికి భవిష్యత్తులో చేయవలసిన పనులు అభివృద్ధిపై స్థానిక నాయకులతో చర్చించారు.

రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

విశాలాంధ్ర - సీతానగరం: రైతులను ఈ పంట నష్టం నుండి పూర్తిగా అందుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని రాజానగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మండలంలో రఘుదేవపురం, చినకొండేపూడి గ్రామ పంచాయతీల రెవెన్యూ పరిధిలో నేలకొరిగిన, నీట మునిగిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించి రైతులతో జరిగిన పంట నష్టం అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రెండు రోజుల్లో పంట నమోదు సాధ్యమేనా అని ప్రశ్నిం చారు. గత ప్రభుత్వంలో రైతులకు ఇన్సూరెన్స్ పూర్తిగా ప్రభుత్వమే చెల్లించేదని ప్రస్తుతం రైతులను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా 40 కోట్ల రూపాయల ఇరిగేషన్ పనులను మంజూరు చేయించి టెండర్లు పిలిచే ప్రక్రియ వరకు తీసుకొస్తే దానిని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఎక్కువ మంది రైతులు ఈ తుఫాన్ లో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతీ రైతుకు న్యాయం జరిగే వరకు వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులకు అండగా నిలిచి పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, సర్పంచ్లు కొండ్రపు ముత్యాలు, సత్యం రాంపండు, రైతు అధ్యక్షుడు ముదునూరి రామకృష్ణ రాజు, యువజన విభాగం చేకూరి నాని, డాక్టర్ బాబు, పిచుకుల విజయ్ కుమార్, గంటా శ్రీనివాసరావు, సురేష్ రాజు, ప్రభాస్ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆవలో ఎమ్మెల్యే గోరంట్ల పర్యటన

విశాలాంధ్ర - కడియం : మండల కేంద్రమైన కడియం ఆవలో గురువారం కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ తో కలిసి, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి పర్యటిం చారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటను స్వయంగా పరిశీలించారు. పంట నష్టం గురించి రైతులతో మాట్లాడారు. పంట నష్టం వాటిల్లిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఆక్రమణలకు గురైన పంట కాలువలను ప్రక్షాళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, ఎంపీడీవో కె రమేష్, తహశీల్దార్ సునీల్ కుమార్, కడియం ఉపసర్పంచ్ వెలుగుబంటి నాని, బిజెపి మండల అధ్యక్షులు బోరుసు సుబ్రహ్మణ్యం, ప్రత్తిపాటి రామారావు చౌదరి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే మద్దిపాటి పరామర్శ

విశాలాంధ్ర - నల్లజర్ల : గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండ లం దూబచర్ల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి చికిత్స పొందుతు మృతి చెందిన జనసేన నాయకులు పురేళ్ళ సత్యనారాయణ తల్లి పురేళ్ళ వరలక్ష్మి. మాజీ వైస్ ఎంపీపీ ఈదే శ్రీను తండ్రి ఈదే వెంకటేశ్వరరావు నాలుగు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు. వీరి కుటుంబాలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు గురువారం పరామర్శించారు ఎమ్మెల్యే వెంట తాతిన సత్యనారాయణ, గుడిసె శివ కృష్ణ, పెనుమాక కిషోర్, రమేష్, తాడిగడప బాలయ్య కూటమి నాయకులు ఉన్నారు.

అధికారులకు పట్టని... యానాదుల ఇబ్బందులు

విశాలాంధ్ర - తాళ్లపూడి : తుఫాను నేపథ్యంలో ప్రజలెవ్వరూ ఇబ్బందులు పడకూడదని ప్రభు త్వం ఆదేశిస్తే, తాళ్లపూడి లో నాలుగు యానాది కుటుంబాలు మూడు రోజులుగా కమ్యూనిటీ హాల్లో ఉండి సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రక్కిలంక పునరావాస కేంద్ర నిర్వహణలో పిల్లకు పాలు బిస్కెట్స్ ఇవ్వలేదని రెవెన్యూ తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి తెలిపిన స్థితి ఉండగా, యానాదులకి చెందిన కొంత మంది బాధితులను రెవెన్యూ శాఖ పట్టించుకోని పరిస్థితి నెలకొంది. వివరా ల్లోకి వెళితే, మూడు రోజులుగా కమ్యూనిటీ హాల్లోనే రాచరి ఇంటిపేరు గల నాలుగు కుటుంబాలు తల దాచుకొని ఉన్నామని, హోరు గాలులు, వర్షం నీరు కూడా తమ కాలనీ లో చివరిగా ఉన్న తమ ఇళ్ల లోకి వచ్చి నిలబడి పోయిందని, నానా యాతన పడ్డా మని యానాది కాలనీ కి చెందిన ఆ కుటుంబాలు అవేదన వ్యక్తం చేస్తున్నాయి. వీరిలో నెలల పిల్ల కూడా వారితోనే ఉంది. బయటికి వెళ్ళలేక కమ్యూనిటీ హాల్ లోనే ఉండి పోయామని తమను ఆదుకోవాలని ఆ కుటుంబాల వారు కోరుతున్నారు. తుఫాన్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్న సమయంలో వీరి ఆచూకీ అధికారులకు ఎందుకు పట్టలేదో కానీ పిల్లా, జల్లా తో నేటి వరకు అక్కడే వున్నారు. వర్షం నీరు, గ్రామం లో మురుగు నీరు వెళ్ళి పోయాక తమ ఇళ్లకు వెళతామని, తమను ఆదుకోవాలని రాచరి కుటుం బాలు కోరుకుంటున్నాయి. ఈ విషయం తెలుసుకున్న వి.ఆర్.ఓ లీల అక్కడ పరిస్థితి పరిశీలించారు.

ఆర్డీవో స్పందన ... అనారోగ్యం వల్లే వ్యక్తి మృతి

విశాలాంధ్ర- తాళ్లపూడి : తాళ్లపూడి మండలం పెద్దెవం గ్రామం లో చల్ల గాలులకు వ్యక్తి మృతి అని వచ్చిన వార్త పట్ల అధికారులు స్పందించారు. మృతి సంఘటన అనారోగ్యం వల్ల జరిగినట్టు అధికారులు వెల్లడించారు. అధికారులు విచారణ చేపట్టి వివరాలు సేకరించారు. కొవ్వూరు ఆర్డీవో రాణి శుష్మిత ఈ సంఘటన లో వివరణ ఇస్తూ వీర్రాజు టిబి వైద్యం చేయించు కుంటూ న్నారని, మద్యం సేవించటం జరుగుతోందని అందువలనే మృతి చెందాడని వైద్యుల ద్వారా సమాచారం వెల్లడైందని ఆమె తెలిపారు.

ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ.. కత్తితో మూడో వ్యక్తి దాడి

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య తెలత్తిన వివాదంలో మూడో వ్యక్తి వచ్చి కత్తితో దాడిచేసుకునే వరకు వెళ్లింది. పోలీస్ వివరాల ప్రకారం సంఘటనలో తాడిపూడి కి చెందిన చింతపల్లి ముత్యాలు అనే వ్యక్తి తీవ్రం గా గాయపడ్డాడు. తాళ్లపూడి ఎస్సై టి రామ కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం తాడిపూడి గ్రామానికి చెందిన కాకరపర్తి వెంకన్న, చింతపల్లి ముత్యాలు మధ్య ఇద్దరు ఘర్షణ పడుతున్నారు. ఇంతలో వెంకన్న స్నేహితుడు వీరిశెట్టి రామలింగేశ్వర రావు చింతపల్లి ముత్యాలు పై కత్తితో దాడి చేసాడు. బాధితుడిని సాయి స్ఫూర్తి ఆసుపత్రికి తరలించారు. సంఘటనా ప్రదేశానికి పోలీసులు చేరుకుని ఇరువురిపై కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

జ్యోతుల నవీన్‌ను కలిసిన కాపు సంక్షేమ సంఘం నూతన కమిటీ

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్‌ను జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మీసాల చినబాబు ఆధ్వర్యంలో గురువారం నూతన కమిటీ సభ్యులందరూ మర్యాదపూర్వంగా కలిశారు. వారిని జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. సంఘం అంటే కలిసి పని చేయడమని అది అందరిని అభివృద్ధి దశలో నడుపుతుందని అన్నారు. జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు జీను పెద్దరాంబాబు, దవులూరి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు మారిశెట్టి రాధా, తుల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తోలేటి సూర్యనారాయణ, కోశాధికారి భైరవ స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి పుర్రే సూరన్న, గేడ్డమూరి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ వాక్ థాన్

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్-2025 సందర్భంగా సంస్థ ఉద్యోగులు రామేశ్వరంపేట జంక్షన్ వరకు వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ అవినీతిని నిరోధించడమనేది మనందరి భాధ్యతని, ప్రతి పౌరుడు అవినీతిని అంతమొందించడంలో తమవంతు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఇలా పూనుకున్నపుడు అవినీతి భూతాన్ని తరిమికొట్టగలమని, ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు, విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రజలంతా తమ వంతు కృషిచేసి అవినీతికి వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిందిగా తెలిపారు. చిన్నపిల్లలలో విద్యార్థి దశ నుండి అవినీతి గురించి, దేశ సమగ్రత గురించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శించిన "అవినీతి వద్దు నిజాయితీ ముద్దు", "అవినీతి సొమ్ము నిలువదు నమ్ము", "చేయి చేయి కలుపుదాం అవినీతిని తరుముదాం" తదితర నినాదాలు పలువురిని ఆకొట్టుకోవడమే కాక ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో మేనేజర్లు నవీన్, కోటేశ్వరరావు, మహేష్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర - మామిడికుదురు : మార్కెట్ యార్డు నిధులతో రైతులకు ఉపయోగపడే వంతెనలు, లింకు రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. నగరం ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ పెనుమాల లక్ష్మి అధ్యక్షతన గురువారం పాలక వర్గ సమావేశం జరిగింది. మార్కెటింగ్ నిధులతో మార్కెట్ కమిటీ కార్యా లయం ఇరు వైపులా మిగిలిన ప్రాంతంలో ప్రహరీ నిర్మిస్తామన్నారు. ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి, సేవలను మరింత విస్తరిస్తామన్నారు. ఎక్స్ ఆఫీషియో సభ్యునిగా సమావేశానికి హాజరైన నగరం పీఏసీఎస్ చైర్మన్ యాలి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే సత్యనారాయణ, చైర్మన్ లక్ష్మి, పాలక వర్గ సభ్యులు ఘనంగా సత్కరించి, అతనికి అభినందనలు తెలిపారు. స్థానిక సర్పంచ్ జాలెం రమణ కుమారి, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

పాలూరి కృష్ణవేణికి డాక్టరేట్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫె సర్‌గా పనిచేస్తున్న "పాలూరి కృష్ణవేణి "విజిటి ఏపి యూని వర్సిటీ అమరావతి నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డా ఆశిష్ గుప్తా నేతృ త్వంలోని "పాలూరి కృష్ణవేణి" సమర్పించిన "థీసిస్ శీర్షిక: "ఏ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఆసిన్ క్లాసిఫికేషన్ యూజింగ్ ఎన్ సెంబిల్ అండ్ హైబ్రిడ్ సిఎన్ఎన్ మోడల్స్ విత్ సపో ర్టింగ్ ఎక్స్ ఏఐ అండ్ ఆప్టిమై జేషన్ "అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. కృష్ణవేణి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధి రోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి శ్రీని వాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా రవి తంగజన్, రిజి స్ట్రార్ డా జి సురేష్, విభాగాధిపతి డా జి శ్రీదేవి, వివిధ విభాగాల విభాగాధిపతులు, అభినందనలు తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

- సముద్రంలో గల్లంతయిన సాయి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలో బీచ్ రోడ్‌లో కుంభాభిషేకం గుడి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మత్స్యకారుల ఉదయం 6 గంటల నుండి రహదారుల దిగ్బంధించి ఆందోళన చేశారు. మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మద్దతు తెలియజేసారు. మత్స్యకారులు తెల్ల వారు జామునుండే వేటకు వెళ్లే సమయంలో బోట్ల నుండి వెళ్లేటప్పుడు కుంభాభిషేకం గుడి వద్దనున్న బ్రిడ్జి కింద నుంచి వెళ్తుండగా బ్రిడ్జి హైట్ నిర్మాణం తక్కువగా ఉండడం కారణంగా అనేక ప్రమాదాలు జరిగి బోట్లు గుద్దుకుని కార్మికుల కిందపడి మృతి చెందుతున్నారని, కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అనేక సార్లు ప్రజా ప్రతినిధులకి తెలియ చేసిన పట్టిం చుకోలేదని ఆయన అన్నారు. తుఫా నులు, వర్షాలు వచ్చేటప్పుడు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని బ్రిడ్జి నిర్మాణాన్ని విశాలంగా మార్చాలని ప్రమాదాలని అరికట్టాలని, మత్స్య కారులను ఆదుకోవాలని అన్నారు. ఈ నిరసనలో ఏ రాజకీయ ప్రమేయాలు లేవని నూతన బ్రిడ్జి నిర్మాణం జరిగే వరకు మత్స్యకారులకు భారత కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. మత్స్యకార గంగపుత్రులకు ప్రజా ప్రతినిధులు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతను పూర్తి చేసి మత్స్యకారుల ప్రమాదాల నుండి కాపాడాలని కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. మొంథ తుఫాను కారణంగా గల్లంతయి మృతి చెందిన సాయి కుటుంబాన్ని ఆదుకొని ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం మత్స్యకారులు చేస్తున్న నిరసనకు కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు విచ్చేసి బ్రిడ్జి నిర్మాణం సెలక్షన్ అయిందని, ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని నవంబర్లో ప్రారంభిస్తామని బ్రిడ్జి పూర్తి చేసేందుకు నేను చొరవ తీసుకుంటానని మత్స్య కారులకు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే హామీతో మత్స్యకారులు నిరసన విరమించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్, ప్రసాద్, రాజు, లోవా, కుమార్, బద్రి, సింహాద్రి, కిరణ్, సాంబయ్య, యోహాను, మోసే, పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - పెదపూడి : అనపర్తి నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి సుమారు రూ.150 కోట్ల విలువ చేసే పంట మొంథా తుఫాన్ వలన నష్టపోయిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తడిచి నేలకొరిగిన గండ్రేడు, పుట్టకొండ, కుమార ప్రియం, శహపురం, కైకవోలు గ్రామాల్లోని పంట పొలాలను ఎమ్మెల్యే నల్లమిల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుఫాన్ వలన పెద్ద ఎత్తున రైతాంగానికి నష్టం ఏర్పడిందని అన్నారు. ఈరోజు, రేపు పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయమని ప్రభుత్వం ఆదేశించామని ఆయన చెప్పారు. ఇటువంటి ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు సీఎం చంద్రబాబు పెద్ద ఎత్తున ముందస్తు చర్యలు చేపట్టడం, ప్రజలకు రక్షణగా నిలవడం అలవాటేనని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడి క్షేత్రస్థాయిలో వాస్తవాలను వివరించామని చెప్పారు. అంచనా తర్వాత మళ్లీ కురిసిన వర్షాలతో 150 కోట్లు నష్టం కంటే ఎక్కువ పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీటన్నిటిని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం సహాయం అందించడం కోసం మార్గదర్శకాలు కూడా రూపొందించాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు ఉన్నారు.

పునరావాస కేంద్రంలో భోజనం ఏర్పాటు

పరిశీలించిన నియోజక ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్

విశాలాంధ్ర - జగ్గంపేట : మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ విస్తృత పర్యటన చేశారు. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం గ్రామంలో తుమ్మలపల్లి రమేష్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ దేగల విజయ్ కుమార్ తుఫాన్ బాధితులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేగల విజయ్‌కుమార్, కిర్లంపూడి మండలం ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, భగవాన్, బొండా నంది బాబు, రామ కృష్ణాపురం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో ఎలక్ట్రీషియన్ మృతి



విశాలాంధ్ర - రాజోలు : సఖినేటిపల్లిలో కరెంటు షాక్‌తో రాజోలు మండలం కడలి గ్రామానికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యడ్ల శంకర్ (39) బుధవారం రాత్రి మృతి చెందారు. మొంథా తుఫాన్ కారణంగా సఖినేటిపల్లి సబ్ స్టేషన్ దగ్గరలో తెగిపోయిన విద్యుత్ వైర్లను సరిచేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై శంకర్ మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గతంలో శంకర్ రాజోలులో విద్యుత్ షాక్ గురై ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. మృతుడు బామ్మర్ది గంట రత్నకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సంగిడిపల్లి ఎస్సై దుర్గా శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా శంకర్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రాజోలు ఏరియా ఆసుపత్రిలో మార్చురీలో ఉన్న శంకర్ మృతదేహాన్ని గురువారం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పరిశీలించి, శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు ఆయన భరోసా ఇచ్చారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- మారేడుబాకలో పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ

విశాలాంధ్ర - మండపేట : మొంథా తుఫాను ప్రభావంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. గురువారం మారేడుబాక గ్రామంలో వ్యవసాయ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించి పంటపొ లాలను పరిశీలించారు. తుఫాను కారణంగా కోతకు వచ్చిన పంట మొత్తం నేలనంటాయని రైతులు ఎమ్మెల్యే వేగుళ్ళ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్య పడవద్దని ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ అధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేసి నివేదిక పంపాలని ఆదేశించారన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాయుడు గంగరాజు, పసలపూడి శ్రీనివాస్, అన్నవరం, సుబ్బారావు, సిద్దిరెడ్డి రామన్న, తీగిరెడ్డి ప్రశాంత్, కూటమి నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ అధికారులు ఏడిసి హెచ్‌కెవి చౌదరి, ఏఒ ప్రభాకర్, పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల రక్షణ కోసం శాస్త్రవేత్తల సూచనలు

విశాలాంధ్ర - సీతానగరం: తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన ఉద్యానవన పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు అందించారు. మండలంలో సీతానగరం గ్రామంలో గల తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ఉద్యాన పంటలైన బప్పాయి, కూరగాయల తోటలను శాస్త్రవేత్తలు డా పుష్ప క్షేత్రస్థాయిలో ఉద్యానవన శాఖ అధికారిని పి రినితో కలిసి రైతులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ అరటి తోటలలో నిల్వ ఉన్న నీటిని వీలైనంత త్వరగా నీరు తీసివేసి తోటలను ఆరేలా చేసి చెట్టు ఒక్కింటికి 100 గ్రాములు యూరియా 80 గ్రాములు పొటాషియం ఎరువులను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్టెన్షన్ అధికారి సౌమిత్రి, వి ఎచ్ ఏలు , రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరూ సమానంగా పనిచేయాలి : ఎమ్మెల్యే వరుపుల

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం మున్సిపల్ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి, రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, విద్యుత్ సదుపాయాల విస్తరణ వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణాభివృద్ధికి సంబందించి సుమారు నాలుగు కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయాలని కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసి ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రాజకీయాలను పక్కనబెట్టి ఏలేశ్వరం అభివృద్ధి కోసం అందరూ కలసి పని చేయాలి. ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎం నారా యణతో మాట్లాడి పాత బీపీఎస్ 2019, ఎల్ఆర్ ఎస్‌కి సంబంధించిన 2020 సంవత్సరాలలో వచ్చిన నిధుల ద్వారా రూ.3 కోట్ల ఏలేశ్వరం మున్సిపాలిటీకి తీసుకురావడంలో కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ పార్టీ ప్రభుత్వం ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధికి ఏ కోసనా నోచుకోలేదని అయితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరాభివృద్ధికి విశేషంగా కృషి జరుగుతుందని కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాల కృష్ణ సభకు తెలిపారు. ప్రత్యేకంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా ఎన్నికైన 15 నెలలకు మొట్టమొదటి సారిగా నగర పంచాయతీ సాధారణ సమావేశంలో పాల్గొనడం కౌన్సిల్స్ లందరికీ చాలా సంతోషంగా ఉందని అంతేగాక రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రికి ఈ మున్సిపాలిటీ గురించి వివరించి మూడు కోట్ల రూపాయల పాత నిధులను సమకూర్చిన ఎమ్మెల్యే సత్యప్రభకి కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యేకు సత్కారం : ఈ సందర్భంగా వైసిపి పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ ప్రస్తుత కౌన్సిలర్ వైస్ చైర్మన్ శిడగం త్రివేణి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకి దుశాలువా కప్పి, పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ శిడగం త్రివేణి, మరో వైస్ చైర్మన్ మసిరపు బుజ్జి, కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్ బాబు, బోధిరెడ్డి గోపాలకృష్ణ (గోపి), పెంద్రా శ్రీను, కొనాల వెంకటరమణ, అలమండ చలమయ్య, కోరాడ రామ లక్ష్మి దేవి, రొట్ట చిట్టీ గౌరి, సామంతుల హైమావతి, మూది నారాయణ స్వామి, సుంకర హైమావతి, బదిరెడ్డి వెంకట రమణమ్మ, యండగుండి నాగబాబు, కోఆప్షన్ సభ్యులు వాగు బలరామ్, దాకమూరి వెంకట రమణ కుమారి, మున్సిపల్ కమిషనర్ పి సూర్య ప్రకాశ రావు, మేనేజర్ జ్ఞాన ప్రకాష్, ఆర్ఐ రాజీవ్, శానిటరీ ఇన్సక్టర్ కుమార్ రాజా, సీనియర్ అసిస్టెంట్ శేషు రాజు, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : తుఫానుకు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. తుఫాన్ ప్రభావంతో ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం, పెద్దిపాలెం గ్రామాల్లో భారీ ఈదురుగాలులు, వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. రైతుల పంటనష్టాలను ప్రత్యక్షంగా ఎమ్మెల్యే సత్యప్రభ గురువారం స్వయంగా సందర్శించారు. పత్తి, వరి పంటలతో పాటు అరటి, బొప్పాయి, ఆకుకూరలు, కూరగాయల పంటలు కూడా నష్టపోయిన పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించి, స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ నుండి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాన్ తాకిడికి గురైన ప్రాంతాల్లో పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయాలని, అధికారులకు సూచించామని తెలిపారు. ప్రాథమికంగా చాలా రకాల పంటలు నష్టపోయిన విషయం గమనించామని, పూర్తి నివేదిక అందిన వెంటనే రైతుల నష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోకా అమృత, కూటమి నాయకులు, దాడి శేషారావు, బొల్లు కొండ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - పెద్దాపురం : కౌన్సిల్ అనుమతి లేకుండా పనులు ఎలా చేపడుతున్నారని, ఎవరి ఒత్తిడితో పనులు చేస్తున్నారని మున్సిపల్ కౌన్సిల్‌లో అధికారులను కౌన్సిలర్లు ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్బంగా కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ తమ వార్డులో పనులు పూర్తికాలేదని, 40 మీటర్ల పొడవైన డ్రైన్‌ను నెలరోజులుగా పూర్తి చేయకుండా అలా వదిలేశారన్నారు. దీంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పనులు చేపట్టకపోవడానికి కారణం తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఇంత నిర్లక్ష్యం తగదన్నారు. కౌన్సిలర్ అరెళ్ళ వీర రాఘవులు మాట్లాడుతూ వాటిల్లో వర్కులు ఎవరు పెడుతున్నారని ఎవరి ఒత్తిడితో పనులు చేపడుతున్నారని పెట్టే ముందు కౌన్సిల్ తెలియచేయద్దా అని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఆలాగే మున్సిపాలిటీలో జనరల్ ఫండ్స్ బ్యాలెన్స్ ఎంత ఉందో తెలియజేయాలి అన్నారు. కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ మాట్లాడుతూ పాఠశాలలో చదివి విద్యార్థులకు పైలేరియా పరీక్షలు నిర్వహించాలని, ఈ విషయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కమ్యూనిటీ హాల్‌కి సంబంధించిన బిల్లు చెల్లింపు విషయంపై అధికారులను నిలదీశారు. సరేనని కార్డు లేకుండా సమావేశానికి ఎందుకు హాజరవుతున్నారని అధికారులను ప్రశ్నించారు. కౌన్సిలర్ కౌన్సిలర్ త్సలికి సత్య భాస్కరరావు మాట్లాడుతూ పట్టణంలో ఇళ్లకు పన్ను విధింపునకు సంబంధించి స్పష్టత ఇవ్వాలని, ప్రజలు ఏమైన గురవుతున్నారన్నారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులోని సమస్యలపై ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ జ్యోతిరాణి, డిఈ ప్రకాశరావు, ఆర్వో అచ్యుత రాజు, శానిటరీ ఇనస్పెక్టర్ ఆదినారాయణ, టిపివో ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీ

విశాలాంధ్ర - అమలాపురం : తుఫాన్ ప్రభావిత కుటుంబాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకులు ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలంలో బాధితులకు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పంపిణీ చేసారు. తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు మత్స్యకారులకు 50 కేజీల చొప్పున, కేజీ ఉల్లిపాయలు, లీటర్ నూనె, కేజీ పప్పు, కేజీ బంగాళ దుంపలు, కేజీ చక్కెర ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బుచ్చిబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం

విశాలాంధ్ర - కరప : తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. గురువారం కరప మండలం ఉప్పలంక గ్రామంలో తుఫాను బాధితులను కలిసి వారికి కావలసిన బియ్యం, నిత్య అవసరాలను పంపిణీ చేశారు. తుఫాన్ కారణంగా పంట నష్టం జరిగిందని, రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. 1154 హెక్టార్లలో పంట నష్టం అధికారులు ప్రాథమిక అంచనా వేశారని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రాజశేఖర్ బాధితులకు తుఫాన్ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో నురుకుర్తి వెంకటేశ్వరరావు, తాసిల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్, ఆర్ఐ పవన్, బండారు మురళి, ముద్రగడ రమేష్, భోగి రెడ్డి కొండబాబు, భోగి రెడ్డి గంగాధర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి అన్ని విధాల లబ్ధి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ గ్రామంలో గురువారం తుఫాన్ బాధితులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ. తుఫాన్ సమయంలో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం ప్రతిక్షణం సముద్ర తీరం వద్ద పర్యటించాలని, అదేవిధంగా మత్స్య కారులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటూ ఎప్పటికప్పుడు వాళ్లకు చెప్పే వారిని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామ స్వామి (బాబు)మాట్లాడుతూ. గతంలో ఏ ప్రభుత్వం కూడా తుఫాను వచ్చిన సమయంలో ఇటు వంటి నష్టపరిహారం ఇవ్వలేదని అది ఓన్లీ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ ఎస్‌వి ఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీళ్ళ ముగ్గు రికి మత్స్యకారులంటే ఎంతో అభిమానం అని కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్ని విధాల లబ్ది జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం, మరి నిత్య వసర వస్తువులు. మిగ తా వారికి 25 కేజీల బియ్యం చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దొరబాబు, సివిల్ సప్లై చైర్మన్ సుధీర్, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సురాడ రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కోర్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, సత్తానంద రెడ్డి, జనసేన నాయకులు, సర్పంచులు ఉమ్మడి జాను, నక్క మణికంఠ, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BOKKA BHAGESHWARI,** W/o. Venkata Ramana Nakshatram Bokka, D.No. 2-12, Old Water Tank, Bhandaru vari Veedhi, Kadiyam, E.G.District, A.P., Pin: 533126, I have changed my name from **BHAGESHWARI VENKATA RAMANA BOKKA** (Old Name) to **BOKKA BHAGESHWARI** (New Name). Hence forth Iam being called **BOKKA BHAGESHWARI,** W/o. Venkata Ramana Nakshatram Bokka, for all purpose.

మహారాజశ్రీ పెద్దాపురం 7th అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు

Arbitration O.P. No.11/2025

Between:

M/s. **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అటార్నీ హోల్డర్** Mr. **లోకవరపు మల్లికార్జునరావు** ... **పిటీషనర్**

And

1.తుమ్మల దుర్గ
2.ఇంటి రామకృష్ణ
3.తుమ్మల నాగేశ్వరరావు ... రెస్పాడెంట్స్

R1: **తుమ్మల దుర్గ,** W/o.నాగేశ్వరరావు, డోర్ నెం.1-109, రామాలయం వీధి, వేలంక గ్రామం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా

పై నెంబరు పిటీషన్ ది.19-11-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయి ఉన్నది. పై పిటీషన్ నందు మీకు ఏమైనా అక్షేపణలు ఉన్న యడల పై కోర్టున ది.**19-11-2025**వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయ్యి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పునిచ్చెదరు.

//శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం//

M.K. మొహియుద్దీన్

పెద్దాపురం **అడ్వకేట్,** పెద్దాపురం

ది.31-10-2025 సెల్: 95421 48566

నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం.09/2025/ఇ1, తేది.30-10-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు- గడువు పొడిగింపు

నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో BPS-2019 & LRS-2020 నిధులు **రూ.245.00 లక్షల** అంచనాల విలువ గల **2 పనులు చేయుటకు 14 రోజుల** కాల పరిమితి కలిగిన టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా పిలుచుటకు **ది. 16-10-2025** ప్రకటించబడినది. తదుపరి మొంథా తుఫాను కారణముగా టెండర్లు తెరచు **తేది 30-10-2025 నుండి తేది 03-11-2025**న పొడిగించబడినది. వివరములకు http://tender. apeprocurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు	:	తేది.15-10-2025 సాయంత్రం గం.08.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు	:	తేది.03-11-2025 ఉదయం గం.10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు	:	తేది.03-11-2025 ఉదయం గం.11.00ల వరకు
4) టెండర్లు తెరచుట	:	తేది.03-11-2025 ఉదయం గం.11.30ల వరకు

సం/- **టి.ఎల్.పి.ఎస్.ఎస్.కృష్ణవేణి, కమీషనర్,**
నిడదవోలు పురపాలక సంఘము.

నేడు ఏఐటీయూసీ 106 వ్యవస్థాపక దినోత్సవం



విశాలాంధ్ర - అమలాపురం : ఏఐటీయూసీ 106 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు వారి సెంటర్లో జెండా ఆవిష్కరణ చేసి విజయోత్స వాలు జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమలాపురంలో ఉదయం 9 గంటలకు ఈదర పల్లి వంతెన జట్లు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ 9:30కి నల్ల వంతన గవర్నమెంట్ హాస్పిటల్‌లో జెండా ఆవిష్కరణ 10 గంటలకు ఎపీపీటిడి ఎంప్లాయిస్ యూనియన్ బస్సు స్టాండ్ వద్ద 10.30 గంట లకు ఆంధ్ర ఆటోవాలా అమలాపురం డివిజన్ వారి ఆధ్వర్యంలో శుభకలశం సెంటర్ వద్ద అన్ని ఆటో కార్మిక సంఘాల నాయకులతో జెండా ఆవిష్కరణ చేయబడునని ఏఐటీయూసీ నగర కార్యదర్శి గూటాల వెంకటరమణ తెలిపారు. ఉదయం 5 గంటలకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా విష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లా ఏఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కేఎస్ బాబు విచ్చేయుచున్నారు. కావున అందరూ ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా వెంకటరమణ కోరారు.

నీటమునిగిన ప్రాంతాలలో సీపీఐ బృందం పర్యటన

విశాలాంధ్ర - పిఠాపురం : వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పట్టణ పరిధిలో యానాదులు కాలని, వైఎస్ఆర్ గార్డెన్ సిపిఐ పార్టీ బృందం పరిశీలించారు. రోడ్లు సరిగ్గా లేక డ్రైన్లు సరిగ్గాలేక రోడ్లు డ్రైనేజీ నీరు నది, సముద్రాలను తలపిస్తున్నాయన్న ప్రాంతాలో పర్యాటించారు. ఈ సందర్భంగా సీపీఐ పిఠాపురం కార్యదర్శి సాకా రామకృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణపరిధిలో డ్రైనేజీ నిర్మా ణాలు చేస్తున్నారు గాని ఈ డ్రైన్ నుండి బయటికి పోవడానికి అవుట్ లైన్ సరిగ్గా లేవని ఆకారణంగా చిన్నపాటి వర్షం వస్తున్న రోడ్లు, డ్రైనే జీలు సముద్రం తలపించే విధంగా ఉంటున్నాయని, ఈసమస్య ఏళ్ళ తరబడి ఉన్నా పోరాటం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. యానాదులు కాలనిలో ఇండ్లు నీటమునిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే మున్సిపల్, రెవెన్యూ అధి కారులు పరిశీలన చేసి నీటమునిగిన ఇండ్లకు ఉపాధి లేక పనులు లేక జీవోనోపాధీ కోల్పోయిన కూటుఃబాలకు రూ.50వేలు నష్టం పరిహారం అందేలా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రజాల నాగేశ్వరరావు, కేత శ్రీను, బొజ్జా రుద్రయ్య, దాలిపర్తి వెంకటరమణ, పేపయకాల వరప్రసాద్, చెరుకూరి గణపతి, మర్రి లక్ష్మి పాల్గొన్నారు.

ఆ భూముల వేలం ప్రక్రియను ఆపండి

- రైతుల పక్షాన పోరాటానికి సీపీఐ సిద్ధం
- నవంబరు 1 వేలం పాటకు హాజరుకానున్న మధు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : మండలంలోని కొమరిగిరిలోని సర్వే నంబర్లు 121, 122లోని భూములకు నవంబర్ ఒకటిన వేలం నిర్వహించేందుకు దేవదాయశాఖ అధికారులు సన్నద్ధమవుతుండగా, ఆ వేలం ప్రక్రియను నిలుపుదల చేయాలని స్థానికులు డిమాండు చేస్తున్నారు. ఇందు కోసం అన్ని రాజకీయ పార్టీలతోపాటు ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులతో కలసి ప్రజలు నాగంపేటలో గురువారం కరపత్రాలను పంపిణీ చేశారు. వేలం ప్రక్రియను నిలుపుదల చేయడంలో తమకు మద్దతు పలకాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు సాకా రామకృష్ణ మాట్లాడుతూ, రైతులకు అన్యాయం జరిగితే ఆత్మహత్య తప్ప మరో శరణ్యంలేదన్నారు. అందుకే రైతుల తరుపున పోరాటం చేస్తామన్నారు. రైతులకు దేవదాయ శాఖకు మధ్య జరిగే ఈ సమస్య కోర్టులో ఉందని కోర్టులో కేసు జరుగుతుండగానే అధికారులు అనాగరిక ఆలోచనతో వేలం పాట నిర్వహించేందుకు ప్రయత్నించడం గర్హనీయమన్నారు. ప్రజాభిప్రాయంతోపాటు రాజకీయ పార్టీల వినతులను పరిగణనలోకి తీసుకోకుండా దేవదాయశాఖ వేలంపాట నిర్వహిస్తే అడ్డుకుంటామని, ఒకటో తేదీన జరిగే వేలం ప్రక్రియకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాడిపాక మధు హాజరవుతాయని తెలిపారు.

మద్దతు ధరకు అమ్మి లాభం పొందండి : కలెక్టర్

విశాలాంధ్ర -పెంటపాడు : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్మడం ద్వారా లాభం పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మండలంలో రావిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో ఏర్పాటు చేసిన ఖరీఫ్ తొలి ధాన్యం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం ప్రారంభించగా, ధాన్యము లోడు లారీని రైస్ మిల్లుకు తరలించేందుకు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లను ప్రారంభించామన్నారు. రైతులు ఎవరి వద్ద నష్టపోకుండా ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే వారి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. దళారులు లేక మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదన్నారు. ఈ-పంట నమోదు చేసుకొని, ఈకేవైసీ పూర్తి చేసుకున్న రైతుల వద్ద మాత్రమే ధాన్యము కొనుగోలు చేస్తారన్నారు. ధాన్యం విక్రయములో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చేయుటకు ప్రతి జిల్లా కేంద్రంలో, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిందని, టోల్ ఫ్రీ నెంబర్ 1967 ను సంప్రదించవచ్చన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు.. 8121676653, 1800 4251291 నందు సంప్రదించాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని, త్వరలో పంట కోతకు వచ్చిన అన్ని ప్రదేశాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభింస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి గూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీకృష్ణ, తాడేపల్లి గూడెం స్పెషల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జునరావు, సివిల్ సప్లైస్ ఎం.డి ఎండి ఇబ్రహీం, తహసిల్దార్లు రాజరాజేశ్వరి, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ చైర్ పర్సన్ ములగల శివ కేశవ, స్థానిక నాయకులు బాబ్జి, ఆకాశపు స్వామి, డాక్టర్ పద్మ నాభుని మురళీమోహన్, రైతులు పాల్గొన్నారు.

వంబర్ 7న రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశం : కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : నవంబర్ 7వ తేదీ (శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు, కలెక్టర్ కార్యాలయం ధవళేశ్వరంలోని పీజీ ఆర్ఎస్ హాల్‌లో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశం జరుగ నున్నట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రెడ్‌క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన పేట్రాన్, వైస్ పేట్రాన్, లైఫ్ మెంబర్స్, లైఫ్ అసోసియేట్ సభ్యులు అందరికీ తెలియచేస్తు ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు నూతన మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా యూనిట్ చైర్మన్ హోదాలో అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా శాఖకు నూతన మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల ఎంపిక జరగనున్నందున, జిల్లా రెడ్‌క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన అందరూ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రకటనలో కోరారు.

అమరవీరులను పోలీసులు ఆదర్శంగా తీసుకోవాలి

ఎస్పీ కిషోర్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : శాంతి భద్రతల కోసం, ప్రజా శాంతి కోసం విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వీరులను పోలీస్ సిబ్బంది ఆద ర్శంగా తీసుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. పోలీసు వారోత్సవాల్లో భాగంగా ఏలూరులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయం వద్ద పెరేడ్ గ్రౌండ్‌లో 'ఓపెన్ హౌస్' కార్యక్ర మాన్ని ఎస్పీ కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌస్‌లో ప్రదర్శించిన వివిధ రకాల పోలీస్ ఆయుధాలను ఎస్పీ విద్యార్థులకు చూపించి మాటి పని తీరును వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధి నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పురో గతి సాధిస్తు న్నట్లు చెప్పారు. పోలీసులను ప్రజలకు క్షేత్రస్థాయిలో దగ్గర చేయాలనే సంకల్పంతో విద్యార్థి దశ నుండే పోలీసు విధి నిర్వహణపై అవగాహనను కల్పిస్తున్నామన్నారు. మహిళల భద్ర త కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ మలేకర్ రక్షణ చర్యలు చేపట్టిందని దానిపై విద్యార్థులు అవగాహన పెంచు కొని రక్షణ పొందాలని సూచించారు. ప్రజ లకు అత్యవసర సమ యాల్లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన 112 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి రక్షణ పొం దాలన్నారు. అదేవిధంగా మహిళల రక్షణ కోసం జిల్లా లో ప్రత్యేకంగా శక్తి టీం అందుబాటులోకి తీసుకు వచ్చామని, ఎవరికైనా ఆపద సమయాల్లో 112, 1930కు ఫోన్ చేస్తే వెంటనే శక్తి టీం మహిళా పోలీ సులు క్షణాల్లో సంఘటన స్థలానికి చేరుకొని రక్షణ కల్పిస్తారని వివరించారు. సమాజంలో అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన వాట్సాప్ నెంబర్ 95550351100 కు సమా చారాన్ని అందించాలని ఎస్పీ కిషోర్ సూచించారు. అలాగే సాంకేతికత ప్రదర్శన, క్లూస్ టీం, కమ్యూనికేషన్ వ్యవస్థ (విహెచ్ఎఫ్ సెట్), బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్ పరికరాలు, డ్రోన్, డాగ్ స్క్వాడ్ వంటి కీలక విభాగాల సాంకేతికతను వివరంగా చూపించారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు, ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, ఏఆర్ ఆర్ఐలు పవన్ కుమార్, సతీష్, ఆర్ఎస్ఐలు, ఈగల్ ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్, ఐటి కోర్ ఇంచార్జి నరేంద్ర, అమరేశ్వర రావు, సత్యనారా యణ, వెంకటేశులు, పోలీస్ అధికారులు సంఘం నాయకులు నాగేశ్వర రావు, రమేషుబాబు, వివిధ విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో 79 మంది టిడ్కో లబ్ధిదారులను తొలగించడం దారుణం

తొలగించిన లబ్ధిదారులకు న్యాయం చేస్తా : ఎమ్మెల్యే



విశాలాంధ్ర - అమలాపురం : అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పారదర్శ కంగా 1634 మంది లబ్ధిదారులు ఎం పిక చేస్తే అర్హులైన 79 మందిని వైసిపి ప్రభుత్వం తొలగించిందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 మంది టిడ్కో లబ్ధిదారులకు వారు కట్టిన లక్ష రూపా యలు చెక్కులను తిరిగి ఇచ్చే కార్యక్రమంలో గత ప్రభుత్వ అక్రమాలను ఆయన ప్రస్తా వించారు. తొలగించిన 79 మంది అర్హతను మరోసారి పరిశీలించమన్నానని, వైసీపీ ఇచ్చిన 79 మంది లబ్ధి దారుల అర్హత నిర్ణయించమన్నానని ఎమ్మెల్యే అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించిన వారికి అవకాశం వస్తే ముందు వాళ్లకే ఇళ్ళను ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 30 మంది లబ్ధిదారులకు కమిషనర్ చాంబర్లో చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో అమ్ముడు చైర్మన్ అల్లాడి స్వామి నాయడు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ తదితరులు ఉన్నారు.

ప్రజలు ఆందోళన చెందొద్దు

ఏలేరు జలాశయంను సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్, ఎమ్మెల్యే సత్యప్రభ ఏలేరు రిజర్వాయర్‌ను సందర్శించి వరద పరిస్థితిని పరిశీలించారు. తుఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఏలేరు నదికి గణనీయమైన వరదనీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా అధికారులు జలాశయం నుండి దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్న నీటిని 5,000 క్యూసెక్కుల నుండి 7,000 క్యూసెక్కులకు పెంచారు. దీంతో లోతట్టు గ్రామాలు మరియు పంట పొలాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ మాట్లాడుతూ జలాశయం సామర్థ్యాన్ని, ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరదనీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. అవసరమైతే దిగువ ప్రాంతాల్లో గండి కొట్టడం వంటి చర్యలు కూడా చేపడతాము అని తెలిపారు. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రస్తుతం ఏలేరు జలాశయంలో వరద పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం అన్ని రక్షణ చర్యలకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జలాశయం అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి గృహమే లక్ష్యం

- ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు
- కలెక్టరేట్‌లోడైరెక్టర్ ప్రియా సౌజన్య సమీక్ష

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి స్వంత గృహం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా హౌసింగ్ ప్రధాన అధికారి కార్యాలయాన్ని సందర్శించి, గృహ నిర్మాణ సంస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. బుజ్జి, జిల్లా హౌసింగ్ సిబ్బంది మర్యాదపూర్వ కంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న గృహనిర్మాణ కార్యక్రమాలపై సమగ్ర వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రియా సౌజన్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన , గ్రామీణ (2.0) పథకం ద్వారా గృహనిర్మాణం వేగవంతం చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి పేదల సంక్షేమం దిశగా ఈ పథకం విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ ప్రాంతం లోని గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాలు లేదా గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుల ద్వారా ఆవాస్ ప్లస్ యాప్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చని ప్రియా సౌజన్య వివరించారు. జిల్లాలో మూడు లక్షల గృహ ప్రవేశాలు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గృహనిర్మాణం పేదల జీవన ప్రమాణాలను మార్చే దిశగా పెద్ద మలుపు తీసుకు వస్తుందని పేర్కొన్నారు. హౌసింగ్ అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ బుజ్జి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,794 గృహాల లక్ష్యానికి 7,394 గృహాలు పూర్తై 69 శాతం పురోగతి సాధించామని తెలిపారు. మిగిలిన 3,400 గృహాలను నవంబర్ చివరినాటికి పూర్తి చేయడానికి అన్ని నియోజక వర్గాల హౌసింగ్ ఇంజనీర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. బుజ్జి, కార్య నిర్వాహక ఇంజనీర్ సి. హెచ్. వేణుగోపాలస్వామి'కి పూర్తి చేయడానికి అన్ని నియోజకవర్గాల హౌసింగ్ ఇంజనీర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. బుజ్జి, కార్య నిర్వాహక ఇంజనీర్ సి. హెచ్. వేణుగోపాలస్వామి (కొవ్వూరు డివిజన్), రాష్ట్ర హౌసింగ్ జేపీసీ అధ్యక్షులు కె. ఎస్. చక్రవర్తి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నల్లజర్ల: గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వస్వం కోల్పోయిన కంచర్ల నాగేశ్వరరావు కుటుంబానికి అండగా ఉంటామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు త్వరలోనే ఇంటిని నిర్మించుకోవడం కోసం రుణాన్ని మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆవలో పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ కీర్తి

విశాలాంధ్ర - కడియం : మొంథా తుపాన్ ప్రభావంతో కడియం మండల ఆవ ప్రాంతంలో నెలకొరిగిన వరి పంట పొలాలను గురువారం సాయంత్రం స్థానిక ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎంపీపీ ప్రసాద్ మండల ఆవ ప్రాంత రైతుల సమస్యల కోసం సంక్షిప్తంగా కలెక్టర్ కి వివరించారు. అలాగే పంట నష్ట పరిహారం కోసం పూర్తి నివేదిక ప్రభుత్వానికి అందించి రైతులకు అండగా నిలవాలని కలెక్టర్ ను కోరారు.

కూటమి నేతల ఐక్యతకు నిదర్శనం ఎండోమెంటు కమిటీలు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి : రాజమండ్రి సిటీలో ప్రతిష్టాత్మక హితకారిణి సమాజం ట్రస్ట్ చైర్మన్ గా డాక్టర్ యాళ్ల ప్రదీప్ సుకుమార్, శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా కొయ్యల రమణ నియమితులయ్యారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రకటించారు. తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో గురువారం కమిటీలను ప్రకటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చైర్మన్లతో పాటు కూటమి లోని టీడీపీ జనసేన బీజేపీ వారితో మొత్తం 11 మంది వంతున సభ్యులను నియమించామని చెప్పారు. రాజమండ్రి నగరంలోని 14 ఎండోమెంటు కమిటీలు ఉండగా ఇంతవరకు 12 కమిటీలు వేశామని, త్వరలో చందా సత్రం, శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్లు, సభ్యులను నియమిస్తామని ఆయన తెలిపారు. రాజమండ్రి క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ ను నియమించినా పునః పరిశీలనకు వెళ్ళిందని ఆయన వివరించారు. ఇప్పుడు నియమించిన ఈ రెండు కమిటీలు నవంబరులో ప్రమాణ స్వీకారం చేస్తాయని ఆయన చెప్పారు. రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఎండోమెంటు కమిటీలు వేస్తున్నామని, దేవస్థానాలు అభివృద్ధి చేసి, వాటి ఆస్తులను పెంచాలని, పుష్కర యాత్రికులు, భక్తులకు సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు.

హితకారిణి సమాజం సభ్యులు :

ఆదిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, బందారు శ్రీనివాసరావు, మేడపాటి సాయి భాగ్యలక్ష్మి, కూచర్లపాటి లలిత రాణి, గుణ్ణం శ్యామ్ సుందర్, చెరుకుమల్లి అనంత సత్య నాగవల్లి, కొడమళ్ళ శ్రీనివాసరావు, మంచెం విజయకుమార్, తణుకు శేషు కుమారి, కిలారి వెంకట నాగలక్ష్మి ఉన్నారు.

కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు:

పిల్లి ప్రసాద్, జొన్న సత్యవతి, అలజంగి దేవుడు, నిమిషకవి వెంకటేశ్వరరావు, గుబ్బల గంగా భవాని, జి.వి.ఆర్.రెడ్డి, తోట కిరణ్ ముద్దుకూరి అనురాధ, ముంగండ త్రివేణి, సమ్మంగి లక్ష్మీదుర్గ ఉన్నారు.

తుఫాన్ ప్రభావిత పంట పొలాల పరిశీలన

- రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆత్రేయపురం మండలంలోని గ్రామాలలో మొందా తుఫాన్ ప్రభావంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం ఆయన ఉదయం నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి, మధ్యాహ్నం సమయంలో ఆత్రేయపురం మండలం కట్టుంగ, నార్కెడిమిల్లి, వసంతవాడ, పులిదిండి, వద్దుపర్రు, వెలిచేరు గ్రామాలను కొత్తపేట ఆర్డీవో శ్రీకర్‌తో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాము. అయితే పంట నష్టం మాత్రం విస్తారంగా జరిగింది. దీనికి ప్రభుత్వం ఇప్పటికే పరిహారం ప్రకటించింది," అని పేర్కొన్నారు. రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తుఫాను బాధితులకు చేయూత నిచ్చిన ఉపాధ్యాయిని

విశాలాంధ్ర - కడియం : మొంథా తుపాను బాధిత కుటుంబాలకు తన వంతు "చేయూత"ను అందించి, ఆదర్శంగా నిలిచారు ఆ ఉపాధ్యాయిని. తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు, ఈదురు గాలులకు పలు బాధిత కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. కడియం మండలం వేమగిరి జాతీయ రహదారి ప్రక్కన, చుట్టు ప్రక్కల గుడారాలు, దేరాలలో పలు కుటుంబాలు నివసిస్తున్నాయి. వారికి మంగళవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు ప్రభుత్వం తరపున భోజన, వసతి సౌకర్యాలు కల్పించారు. బుధవారం రాత్రి వెంకాయమ్మపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని, చేయూత తూర్పు గోదావరిజిల్లా ఇన్చార్జి మెంబరు అయిన సాకా అనిత సుమారు 60 మందికి భోజనాలు సమకూర్చి తనవంతు చేయూత నందించారు. అలాగే బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ప్రభుత్వం కల్పించిన ముందస్తు చర్యలలో భాగంగా ప్రభుత్వానికి అండగా తనవంతు స్పూర్తితో చేసానని అనిత పేర్కొన్నారు. సిఆర్ఎంటి వెంకటేష్ సహకారం అందించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సాకా అనితకు బాధిత కుటుంబాలు, స్థానిక పెద్దలు అభినందనలు తెలిపారు.

పునరావాస కేంద్రాలను కొనసాగించండి

- కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వెల్లడి.

విశాలాంధ్ర - గోపాలపురం : కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సమాచారం తెలుసు కున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హుటాహుటిన ఆయా గ్రామాలను సందర్శించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ నిన్నటి వరకు తుఫాను వెంటాడిందని నేడు గంటసేపుఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండలంలోని పెద్దాపురం చిట్యాల గోపాలపురంలోని రజక పేట ఉప్పరగూడెం పెద్దగూడెం, లోతట్టు ప్రాంతాలలో ఎండ్లలోనికి వరద నీరు చేరిపోవడం, గోపాలపురంలోని పంచాయితీని ఆనుకొని ఉన్న రోడ్డు ఎగువ ప్రాంతం నుండి వచ్చే వరద నీటితో పూర్తిగా నిండిపోవడం వల్ల ఆ వీధి లోని ప్రజలు ఇండ్లలో నుంచి బయటకు రావడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. రహదారి పూర్తిగా జలమయమైనట్లు ఆయన వివరించారు. తుఫాను, అకాల వర్షం కారణంగా పంట పొలాలు దెబ్బతిన్నాయని లోతట్టి ప్రాంతాలలోని కొన్ని గ్రామాలలో ఇండ్లు దెబ్బతిన్నాయని అందరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం అధికారులు, నాయకులతో మాట్లాడుతూ పునరావాస కేంద్రాలు కొనసాగించండి బాధితులకు అవసరమైన వసతులను సమకూర్చండని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొర్లపాటి అన్నవరం, గన్నిన రామారాయుడు, కొర్లపాటి రాము, గద్దె హరిబాబు, నూతంగి దొరబాబు, భవాని, పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఉద్యాన రైతులపై మొంథా తుఫాన్ ఎఫెక్ట్

విశాలాంధ్ర - కొవ్వూరు : తుఫాన్ ప్రభావం గల ఉద్యాన పంటలు పరిశీలన అధిక వర్షాలు మరియు మొంథా తుఫాన్ నేపథ్యం లో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొవ్వూరు మండలం ఉద్యాన అధికారి- డి.సుధీర్ కుమార్ , అరటి ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు బృందం, డాక్టర్ పి లలిత కామేశ్వరి ,డాక్టర్ కే.రవీంద్ర కుమార్ , కలిసి కొవ్వూరు మండలంలో పెనకన మెట్ట గ్రామంలో గురువారం పర్యవేక్షించి రైతులకు మెళకువలు తెలిపారు అరటి తోటల్లో అరటి తోట లో ఎక్కడయినా నీరూ ఉంటే త్వరగా బయటకు పంపించాలి. అలాగే తయారయినా గెలలను కొట్టి వెంటనే మార్కెట్ కి తరలించి, నేల ఆరిన తరు వాత ఒక్కో మొక్కకు యూరియా 100గ్రా. ం పొటాష్ 80గ్రా. వేయాలి. ఆకుమచ్చ, దుంప కుళ్లు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్/బోర్డో మిశ్రమం, ప్రొపికొనజోల్ లేదా మాంకోజెబ్ పిచికారీ చేయాలి. కూరగాయల పంటలు ముఖ్యంగా టమాట, వంకాయ, మిర్చి, కాలీఫ్లవర్, దోసకాయ, బీరకాయ, కాకరకాయ మరియు ఇతర కూరగాయలు నష్టాన్ని తగ్గించుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఆ పొలాల్లో నీరు నిల్వ కాకుండా వెంటనే కాలువల ద్వారా బయటకు పంపాలి అలాగే మొక్కల వేర్ల చుట్టూ మట్టి ఎత్తి వేసి వేర్లు కుళ్లకుండా రక్షించుకోవాలి వర్షాల తర్వాత పంటల్లో ఫంగస్ వ్యాధులు విస్తరిస్తాయని హెచ్చరించారు. వాటి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా మెటాలాక్సిల్ వంటి ఫంగిసైడలను స్ప్రే చేయాలని సిఫారసు చేస్తున్నారు. వర్షాల కారణంగా నేలలోని పోషకాలు కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల రైతులు 19:19:19 వంటి నీటిలో కరిగే ఎరువులను ఉపయోగించాలి. ఈ పర్యటనలో పెనకనపెట్ట గ్రామ సర్పంచ్ మేకల శ్రీనివాస్ , దొమ్మేరు సొసైటీ చైర్మన్ గారపాటి రామకృష్ణ ఏళ్ల రామారావు , పసుపులేటి రాంబాబు , గ్రామ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట నష్టాల అంచనా

విశాలాంధ్ర-దేవరపల్లి: తుఫాను వలన దేవరపల్లి మండలంలో ఎనిమిది వందల పది ఎకరాలు వరి కె 125 ఎకరాలు మినుము దెబ్బతిన్నట్లు దేవరపల్లి మండల వ్యవసాయాధికారి కే కమల రాజు తెలిపారు గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు తుఫాను వలన దెబ్బతిన్న పంట నష్టాలను అంచనా వేస్తున్నామని మండలంలో 15 గ్రామాలలో పర్యటించామని తెలిపారు ఆర్బీకే సిబ్బంది అంత అంచనా వేశారని నివేదిక గురువారం సాయంత్రం అందజేస్తామని కమల రాజు తెలిపారు దెబ్బతిన్న వరి పంటపై 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని ఆయన పేర్కొన్నారు బుధవారం గురువారం రోజులలో పంట నష్టాన్ని అంచనా వేశామని ప్రాథమిక నివేదిక అందజేస్తున్నట్లు తెలిపారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విద్యా వ్యాపారమే

కోటి సంతకాల సేకరణ ప్రారంభం

విశాలాంధ్ర - కాట్రేనికోన : రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం అంటే మెడికల్ విద్యను వ్యాపారం చేయడమేనని రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ, ముమ్మిడివరం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్‌లు విమర్శించారు. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ముమ్మిడివరం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గురువారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరుపదలు చేయాలని కోటి సంతకాలు సేకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ సభ్యురాలు కాశి బాలమునికుమారి, నాయకులు నల్లా నరసింహమూర్తి, చొల్లంగి వెంకటేశ్వరరావు, వైసీపీ అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

నిండు తుఫాన్‌లో సత్తా చాటిన పడమర కండ్రిక ఎనర్జీ అసిస్టెంట్ గొట్రు రాజు

విశాలాంధ్ర - కపిలేశ్వపురం : ఇటీవల పెను బీభత్సం సృష్టించిన తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా కపిలేశ్వపురం మండలం పడమర కండ్రిక సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ గొట్రూ రాజు తన వృత్తిపట్ల తనకున్న అంకితభావాన్ని చాటుకున్నాడు. ముఖ్యంగా 27, 28, 29 తేదీలలో పడమర కండ్రిక గ్రామ పరిధిలో విద్యుత్ సమస్యలు తీవ్ర స్థాయిలో తలెత్తిన తనకున్న నేర్పరితనంతో పై అధికారులు సలహాల మేరకు గ్రామంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పగలు రాత్రి తేడా లేకుండా విద్యుత్ గ్రామ ప్రజలకు అందించే ప్రయత్నంలో సఫలీకృతమయ్యాడు. మరీ ముఖ్యంగా రామచంద్రపురం కపిలేశ్వరపురం అధికారులు సూచనల మేరకు విద్యుత్ వైర్ల పై పడే చెట్లు , విద్యుత్ స్తంభాల మీద విద్యుత్ స్తంభాల మీద ఏర్పడిన సమస్యలను ఎదుర్కొంటూ ప్రజలకు విద్యుత్ అందించే ప్రయత్నంలో గ్రామస్తులు యొక్క మన్ననలు పొందారు. రాజు చేసిన కృషి పట్ల గ్రామస్తులు మరియు అధికారులు, వ్యాపారులు, రైతులు, గృహనిలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తుఫాన్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మొంథా తుఫాన్ కారణంగా గృహాలు దెబ్బతిన్న బాధితులు, రైతులకు ప్రభుత్వం కాలయాపన లేకుండా నష్టపరిహారం అందిం చాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు అన్నారు. గురువారం ప్రత్తిపాడు, రౌతుల పూడి మండలాల్లో పర్యటించిన పలు కుటుంబాలకు ఆర్థిక సాయం, నిత్య వసర వస్తువులు అందజేశారు. ఒమ్మంగి గ్రామంలో తుఫాను ప్రభావంతో ఇళ్ళు దెబ్బతిన్న గోపు కాపు, బాబ్జి, చుక్కల తాతారావు చెందిన గృహాలు దెబ్బ తినడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన షేక్ సత్తిబాబు అనారోగ్యంతో ఉండడంతో రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే రౌతులపూడి మండలంలో కంచర్ల విజయ కుమారి, గెద్దనాపల్లి తాతీలు కుటుంబాలకు రూ.5 వేలు వంతున రెండు కుటుంబాలకు మురళి రాజు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలోని వరి, పత్తి కూరగాయ పంటలకు తీవ్ర నష్టం జరిగిందని అధికారులు త్వరితగతిన పంట నష్టం పై అంచనాలు చేపట్టి ప్రభుత్వానికి నివేదించాలన్నారు. గృహాలు దెబ్బతిన్న బాధితులకు తక్షణం నూతన గృహాలు మంజూరు చేయాలన్నారు. తమ ట్రస్ట్ తరఫున నియోజక వర్గంలోని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, ఎంపీటీసీ భాస్కర్ రావు, నానిపల్లి చంటి, వైసీపీ నాయకులు గంట గంగబాబు, తోలేటి శేఖర్, గంట లచ్చబాబు (బుజ్జి), నార్లంక వెంకన్నబాబు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, ముమ్మిడి వీరబాబు, మిత్తన వీరబాబు, దారా నూకరాజు పాల్గొన్నారు.

తుఫాన్‌లో నష్టపోయిన వారిని ఆదుకోవాలి -రామకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర - కాట్రేనికోన : మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని తక్షణమే ఆదుకోవాలని వైసీపీ అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ లో నష్టపోయిన వరి చేలకు ఎకరాకు 25 వేల రూపాయలు, వాణిజ్య ఉద్యాన పంటలకు 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని, పంటలకు ఇన్సూరెన్సుతో సంబంధం లేకుండా పరిహారం అందజేయాలని ఆయన అన్నారు. తుఫానుకు ముందు పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు 3000 రూపాయలు వెంటనే పంపిణీ చేయాలని, తుఫాన్ లో పడిపోయిన కొబ్బరి చెట్టుకు 6000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, దానితోపాటు రైతులకు కొబ్బరి మొక్కలను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. అలాగే మొంథా తుఫాన్‌లో పడిపోయిన ఇండ్లకు 50 వేల రూపాయలు చెప్పున నష్టపరిహారం ఇచ్చి గృహ రుణాలు మంజూరు చేయాలని, తుఫాన్ కారణంగా వేటలేక పస్తులు ఉంటున్న మత్స్యకారుల ప్రతి కుటుంబానికి 5000 రూపాయలు పంపిణీ చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లొల్ల ఆదర్శ పాఠశాలలో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠ శాలల విద్యార్థులకు సీజనల్ జ్వరాలు రాకుండా ఉచిత హోమియో మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి వెంకట రామన్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అధిక వర్షాల కారణంగా అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి. ఉపాధ్యాయులు చిన్నారుల్లో ఆరోగ్య అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లా డుతూ, "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పాఠశాలలు, ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వాసుకి, సాయిరాం, గోవిందు, శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అపోలోలో "స్ట్రోక్ అవేర్‌నెస్" ప్రోగ్రామ్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా కాకినాడ అపోలో హాస్పిటల్లో అవేర్‌నెస్ మీట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ మనీశ్ గార్గ్ మాట్లాడుతూ స్ట్రోక్ వచ్చినప్పుడు వెంటనే చికిత్స అందించడం ప్రాణాలను కాపాడటంలో కీలకం అని తెలిపారు. గురువారం కాకినాడ అపోలో ఆసుపత్రిలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం, చికిత్స ఆలస్యం చేయకుండా తక్షణమే ఆసుపత్రికి చేరుకోవడం చాలా అవసరమని ఆయన చెప్పారు. "ముఖం వంకరగా మారడం, చేతులు-కాళ్లు సడిలిపోవడం, మాట్లాడే సామర్థ్యం తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలి" అని డాక్టర్ గార్గ్ సూచించారు. దీజు ఫీూాు(ధుశ్రీఅఎఫ, జుఎవం, ఖీఎఎ, ాంతీఎం, ాజుావఎప్ప్త, ుఅఎఎ) అనే ఫార్ములా ద్వారా స్ట్రోక్‌ను త్వరగా గుర్తించవచ్చని ఆయన వివరించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ న్యూరో విభాగం అధిపతి డాక్టర్ వి భాస్కర్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్‌లో 24 గంటల అత్యాధునిక స్ట్రోక్ ట్రీట్‌మెంట్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రోగులు తక్షణమే ఆసుపత్రికి వస్తే 4.5 గంటల లోపే క్లోట్ బస్టింగ్ థెరపీ ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని వివరించారు. హాస్పిటల్ న్యూరోమెడిసిన్ విభాగం ఇన్‌చార్జ్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ స్ట్రోక్ బాధితులకు అవగాహన, సమయానుకూలమైన చికిత్స, పునరావాసం అత్యంత కీలకం అని చెప్పారు. సముద్ర హెల్త్‌కేర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు చెందిన సీనియర్ మేనేజర్ (కార్పొరేట్ బిజినెస్ హెడ్) ఎన్ అంజనేయస్వామి మాట్లాడుతూ అపోలోలో రౌండ్ ద క్లోక్ స్ట్రోక్ మేనేజ్‌మెంట్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రజల్లో అవగాహన పెంచడం మా ప్రధాన లక్ష్యం" అని స్వామి పేర్కొన్నారు.

ఈవీఎంల భద్రతకు చర్యలు : కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర -కాకినాడ : ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు అవసరమైన చర్యలు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదాము భద్రతను తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీఎం జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - కరప : అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పేర్కొ న్నారు. గురువారం, కరప మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి పంట నష్టం అంచనా వేయడం జరిగిందన్నారు. 15 వేల ఎకరాల్లో పంట సాగు చేస్తుండగా 3500 ఎకరాల్లో పంట నేలకొరిగిందని పిల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఆర్బిఎల్ ద్వారా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 18 ఆర్బికేలను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బుంగ సింహాద్రి, మద్దూరు స్వామి, గండి వెంకటేశ్వరరావు, బీపురుపల్లి జయేంద్రబాబు, పులప కూర శుభ మహేష్, అనుకూల రాంబాబు, ఆట్ల గోవిందు, నర్సింగరావు, బుజ్జి జానకి రామయ్య తదితరు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో ఆర్టీసీ సిబ్బంది ముందంజ వేయాలి

-హెవీ డ్రైవింగ్ స్కూల్ శిక్షణ తరగతులు ప్రారంభం

- ఆర్టీసీ డిపోను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

విశాలాంధ్ర - రాజానగరం : ప్రజాసేవలో ఆర్టీసీ సిబ్బంది ముందంజ వేయాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) విజయవాడ జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయ రత్నం అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని ఏపీఎస్ ఆర్టీసీ డిపోను గురువారం సందర్శించారు. దీనిలో భాగంగా డిస్పెన్సరీ, బస్ స్టేషన్, కార్గో కౌంటర్, గ్యారేజీ, డిపో మేనేజర్ కార్యాలయం, ఎర్నింగ్ సెక్షన్‌లను పరిశీలించారు. గ్యారేజీ ఆవరణలో మొక్కలు నాటారు. రాజమహేంద్ర వరం డిపో నడుపుతున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ 14వ జట్టు శిక్షణ తరగలను పచ్చజెండ ఊపి ప్రారంభించారు. శిక్షణ పొందబోయే డ్రైవర్లకు పలు సలహాలు, సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఉన్నత సేవలు అందించడం కూడా ప్రజాసేవలో భాగమేనన్నారు. వారితో మర్యాదపూర్వకంగా నడుచు కోవాలని చెప్పారు. స్త్రీ శక్తి పథకం విజయవంతం చేసినందుకు ఉద్యోగులను అభినందించారు. అనంతరం డ్యూటీలో ఉన్నత ప్రతిభ కనబరిచిన పలువురు డ్రైవర్లు,కండక్టర్లు,గ్యారేజీ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి యేలూరి సత్యనారాయణ మూర్తి, డిపో మేనేజర్ కె.మాధవ, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్)శేషారావు, ఎస్సి కార్పొరేషన్ ఇడి జె.సత్యవతి, ఆర్టీసీ వివిధ శాఖల సూపర్వైజర్లు,ఉద్యోగులు పాల్గొన్నారు.